ప్రజాశక్తి

బుధవారం 20 ఆగస్టు 2025 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

ఎన్నికల హామీలు ఏమయ్యాయి.?

- తెరపైకి పి-4, కొత్త కొత్త విజన్ డాక్యుమెంట్లు
- ప్రచారంలో జిల్లాకు ఇచ్చిన హామీల అమలు ప్రశ్నార్థకం
- నిధుల్లేవంటూ అన్నింటినీ పక్కనపెట్టేసిన పాలకపక్ష నేతలు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఎన్నికల ప్రచారంలో కూటమి నేతలు ఎన్నెన్నో హామీలు ఇచ్చారు. జనం అడిగినా.. అడగకపోయినా ఏదిపడితే అది చేస్తామని చెప్పేశారు. ఎక్కడ ఏ చిన్న సమస్య ఉన్నా.. దాన్ని ప్రస్తావించి అధికారంలోకి రాగానే పరి ష్కారం చేస్తామంటూ ఊదరగొట్టారు. ఇవన్నీ ఇప్పుడు ఏమయ్యాయన్నదే ప్రశ్నగా మిగిలింది. అంతకుముందు పాదయాత్ర చేపట్టిన యువనేత లోకేష్ కూడా నియోజకవర్గానికి డజను హామీలు ఇచ్చారు. అవి కూడా ఎన్నికల సమయంలో మరోసారి అభ్యర్థులు గుర్తు చేసి.. అధికారం తమ చేతికి రాగానే వాట న్నింటినీ పరిష్కారం చేస్తామంటూ బల్లగుద్ది చెప్పారు. వైసిపి ప్రభుత్వం చేయలేనివన్నీ తాము చేస్తామంటూ చెప్పేశారు. ఇప్పుడు వాటి అడ్రస్ ఎక్కడన్నదే చర్చగా మారింది.

నిధుల్లేవంటూ కాలం గడుపుతున్నారు. ప్రజలకు చెప్పిన మాటలు ఆచరణలో చేసి చూపుదామనే ఆలోచనలోనూ కనిపించడం లేదు. సంపద సృష్టించి అన్ని సమస్యలకూ పరిష్కారం చూపుతామన్న కూటమి నేతలు ఇప్పుడు అన్నింటికీ ఆర్థిక ఇబ్బందులను చెబుతూ కాలం గడుపుతున్నారు. ఇచ్చిన హామీలకు ఏడాది గడిచింది. రెండో ఏడాది లోకి అడుగుపెట్టాం. వాటి సంగతి ఏమిట న్నదీ కూటమి నేతలకే అంతుచిక్కడం లేదు. ఏడాదిలో వెలిగొండను పూర్తిచేస్తామన్న హామీ ఇప్పటికీ ప్రశ్నార్థకంగా మారింది. నిధుల్లేవు. పరిహారాలు, ప్యాకేజీలు ఇవ్వలేదు. నిర్వాసితు లకు చేయాల్సినవేవీ చేయలేదు. పదేపదే వెలిగొండను పూర్తి చేస్తామంటూ చెప్పినదే చెబుతూ వస్తున్నారు. నిధుల కేటాయింపు అరకొరగానే ఉంది. ఇదే తీరు కొనసాగితే వచ్చే నాలుగేళ్లలోనూ పూర్తవుతుందా? అనే సంశ యం కలుగుతోంది. మార్కాపురం 2లో

భక్షక భటుడు.!

- వెలుగుచూస్తున్న పుల్లలచెరువు ఎస్ఐ దౌర్జన్యాలు
- వరుస ఫిర్యాదులు
- ఎస్పీని ఆశ్రయిస్తున్న బాధితులు

మెయిన్ 6లో

ఐద్వా జిల్లా మహాసభల సందర్భంగా కొండపిలో మహిళల ర్యాలీ

ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఉద్యమాలు

3లో

ప్రాణాలను బలిగొన్న ఈత సరదా

3లో

ఎన్నికల హామీలు ఏమయ్యాయి.?

(మొదటిపేజీ తరువాయి)

జిల్లాను ఆఘమేఘాలపై ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. దీనిపైనా కాలయాపనే సాగుతోంది. ఇటీవల మంత్రులతో కమిటీ వేశారు. జనంలో చర్చ తీవ్రమవడంతో నివేదిక ఇవ్వాలని సిఎం చంద్రబాబు ఆ మంత్రులను కోరారు. మొన్న కమిటీ భేటీ అయ్యారు. నివేదిక వచ్చాక జిల్లా ఏర్పాటు చేస్తారా? దాన్నీ నాన్చుతారా? అనేదీ చూడాలి. ఉపాధి అవకాశాల కోసం కనిగిరి, దొనకొండ వద్ద పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. కనిగిరి వద్ద రిలయన్స్ సంస్థ బయో ఇంధనం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. పరిశ్రమ పనులు మొదలు కావాల్సి ఉంది. మిగతా చోట్ల భూమిని సేకరించారు. పరిశ్రమలు లేవు. ఉపాధి లేదు. ఇక పాలపొడి ఫ్యాక్టరీ మూతపడే ఉంది. దాన్ని తెరిపించేందుకు సుమారు రూ.70 కోట్ల నిధులు కావాల్సి ఉంది. ఆ నిధులు ఇప్పుడు ప్రభుత్వం ఇచ్చే స్థితిలో లేకనే వదిలేశారు. ఒంగోలు పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. అసలు రోజూ తాగునీళ్లే లేవు. పోతురాజుకాలువ ఆధునీకరణ పనులకూ నిధుల్లేవు. రోజూ తాగునీరు హామీ ఎండమావిగానే మారింది. అన్ని మున్సిపల్ పట్టణాల్లో టిడ్కో ఇళ్లను అలాగే ఉంచారు. శిథిలావస్థకు చేరుతున్నాయి. వాటిని వెంటనే లబ్ధిదారులకు అప్పగిస్తామని చెప్పారు. ఇదీ జరగలేదు. వైసిపి ప్రభుత్వంలో ఎలా ఉంచారో ఇప్పుడూ అలాగే పెట్టారు. పట్టణాల్లో రెండు సెంట్ల స్థలం అన్నారు. ఎక్కడ ఇచ్చారనేదీ చూడాలి. ఒంగోలులో ఎన్నికలకు ముందు సెంటు స్థలం ఇచ్చారు. వాటి విషయం సందిగ్ధంగానే ఉంది. విచారణలో సగం మంది అనర్హులున్నారని తేల్చారు. అర్హులకైనా రెండు సెంట్లు ఇవ్వాల్సి ఉంది. ఈ ప్రక్రియా ముందుకు సాగలేదు. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన కాలనీలు పూర్తి కాలేదు. చాలా చోట్ల నిలిచిపోయాయి. నియోజకవర్గాల్లో స్థానికంగా ఉండే సమస్యలపై ఇచ్చిన హామీలూ అలాగే ఉన్నాయి. ఏడాదిలో కొన్ని పనులు చేపట్టారు. ఇద్దరు మంత్రులు ఉమ్మడి జిల్లాలో ఉన్నందున వారి శాఖల నుంచి పనులు మంజూరు చేస్తున్నారు. మంత్రి గొట్టిపాటి విద్యుత్ శాఖ నుంచి సబ్‌స్టేషన్లు మంజూరు చేసి.. శంకుస్థాపనలు చేశారు. మంత్రి స్వామి హాస్టల్ భవనాలకు నిధులు మంజూరు చేసి.. వాటి పనులు చేపట్టేలా చూస్తున్నారు. ఇక రాష్ట్రస్థాయిలో ఉన్న పథకాలు, సాధారణంగా వచ్చే నిధులతో పాటు సాధారణ పాలన సాగుతోంది. ఇక కొత్తగా తెరపైకి అనేక పథకాలు వచ్చాయి. పి-4 అనే పథకాన్ని తెరపైకి తెచ్చారు. ఇది ఆచరణలో గందరగోళంగా మారింది. విజన్ డాక్యుమెంట్లు వచ్చాయి. రానున్న ఐదేళ్లకు, 2047 నాటికి విజన్ డాక్యుమెంట్లు తయారుచేశారు. ఇవన్నీ ఇప్పుడు కాగితాలపైనే ఉన్నాయి. నివేదికలు అందంగా తయారుచేశారు. ఏం చేయాలన్నా నిధులు కీలకంగా ఉన్నాయి. వాటికోసం నానా తిప్పలు పడుతున్నారు. మళ్లీ భూసేకరణల పర్వం మొదలైంది. కందుకూరు నియోజకవర్గం కరేడులో బలవంతంగా భూసేకరణ సాగుతోంది. నిర్బంధాలు మొదలయ్యాయి. ఇవన్నీ ఎన్నికల్లో ప్రస్తావనే లేని అంశాలు. ఏదేమైనా ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలపై పాలకపక్ష నేతలు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

'ఉల్లాస్-అక్షర ఆంధ్ర' విజయవంతానికి కృషి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఉల్లాస్-అక్షర ఆంధ్ర అక్షరాస్యతా కార్యక్రమం విజయవంతానికి కృషి చేయాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. ఉల్లాస్- అక్షర ఆంధ్ర కార్యక్రమంపై ఒంగోలు పిజిఆర్ఎస్ హాలులో కలెక్టర్ అధ్యక్షతన ఎంపిడిఒ, ఎంఇఒ, డిఆర్‌డిఏ, ఎపిఎం, డిడబ్ల్యుఎంఎ, ఎపిఒ, నగరపాలక కమిషనర్లు, సిటీ మిషన్ మేనేజర్లకు జిల్లా స్థాయి శిక్షణా కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 15-59 సంవత్సరాల మధ్య నిరక్షరాస్యులైన వయోజనులకు ఉద్దేశించిన సాంకేతికత, వయోజన విద్య అందుబాటులోకి తెచ్చే కార్యక్రమమని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో స్వచ్ఛంద బోధకులుగా కనీసం 10వ తరగతి విద్యార్హత ఉన్న వారు ఎవరైనా సరే 10 మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేయవలసి ఉంటుందని తెలిపారు. జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ నిరక్షరాస్యులైన యస్.హెచ్.జీ మహిళలకు ఇది ఒక వరమని పేర్కొన్నారు. జడ్పీ సిఈఒ బి.చిరంజీవి ఎంపిడిఒలకు, డిఆర్‌డిఏ పీడీ ఎపిఎంలకు, మెప్మా పీడీ సిఎంఎం, సిఒ, ఆర్‌పిలకు డ్వామా పీడీ ఏపిఎం, ఎపిఒలకు, డిఈఒ ఎంఈఓలకు ఉల్లాస్-అక్షర ఆంధ్ర అక్షరాస్యతా కార్యక్రమం గ్రామ స్థాయిలో విజయవంతానికి తగిన సూచనలు, సలహాలు అందజేశారు. కార్యక్రమంలో వయోజన విద్యాశాఖ ఉపసంచాలకులు బి.జగన్మోహన రావు, వయోజన విద్యా శాఖ పర్యవేక్షకులు, అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారులు, గణాంక అధికారి పాల్గొన్నారు.

ప్రకటన

మహారాజశ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇ.పి.నెం.8/2021 ఇన్ ఒ.యస్.నెం.346/2018
వేమూరి రవీంద్రబాబు ... డి.హెచ్.ఆర్.
V.s.,
గుర్రం నారాయణస్వామి ... జె.డి.ఆర్

వేలం ప్రకటన

పైన తెలిపిన డి.హెచ్.ఆర్. అయిన **వేమూరి రవీంద్రబాబు** పై నెంబరు దావా డిక్రీ ప్రకారం వారికి రావలసిన డిక్రీ ధనము మరియు ఇతర పరిహారములు రాబట్టుకొను నిమిత్తం పైన తెలిపిన జె.డి.ఆర్ అయిన **గుర్రం నారాయణస్వామి**గారి అస్తులైన ఈ దిగున చూపబడిన షెడ్యూలు ఆస్తులను గౌరవనీయులైన పై కోర్టువారి ద్వారా వేలం జరిపించుటకు పైనెంబరు ఇ.పి, దాఖలు చేయగా **తేది:08-09-2025** న సదరు ఇ.పి. షెడ్యూల్ దాఖలా ఆస్తులను వేల వేయుటకు వాయిదా అయివున్నది. కావున సదరు వేలంలో పాలొన దలచేనవారు **తేది: 08-09-2025**న పైకోర్టువారి ఎదుట **ఉదయం గం॥10:30 నిమిషముల** నుండి హాజరుఅయి దిగువ చూపబడిన షెడ్యూలు దాఖలా ఆస్తులను గౌరవనీయులైన పై కోర్టువారి షరతుల ప్రకారము సదరు వేలములో పాలొనవచ్చునని యావన్మంది ప్రజానికానికి ఇందు మూలముగా ఈ వేలం ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

ఇ.పి.షెడ్యూలు

ఐటమ్ నెం.1:
ప్రకాశంజిల్లా, పొదిలి స.డి., మర్రిపూడి మండలం, గార్లపేట గ్రామ సర్వేనెం.59/1రు లోని విస్తీర్ణం య.1-84ట్లు, సర్వేనెం.59/2రులోని విస్తీర్ణం య.0-60ట్లు మరియు సర్వేనెం.59/3రు లోని విస్తీర్ణం య.0-20ట్లు వెరశి పై మూడు సర్వేనెంబర్లు కలగలిసిన ఏక ప్రదేశం య.2-64ట్లు గల భూమికి **హద్దులు:- తూర్పు:** నల్లూరి లక్ష్మీనర్సుగారి భూమి, **దక్షిణం:** ముండ్లమూరి మోహన్‌రావు గారి భూమి, **పడమర:** గుర్రం శ్రీనివాసులు గారి భూమి, **ఉత్తరం:** వంక.
డి.హెచ్‌ఆర్.వాల్యు: **రూ.2,50,000/-**, అమీన వాల్యు: **రూ.3,00,000/-**
మార్కెట్ వాల్యు : సర్వేనెం.59/1 : **రూ.3,23,840/-**, సర్వేనెం.59/2 : **రూ.1,05,600/-** సర్వేనెం.59/3 : **రూ.35,200/-**

ఐటమ్ నెం.2:
ప్రకాశంజిల్లా, పొదిలి స.డి.మర్రిపూడి మండలం, గార్లపేట గ్రామ సర్వేనెం.18/4రు లోని విస్తీర్ణం య.2-36ట్లు గల భూమికి **హద్దులు:- తూర్పు:** గుర్రం శ్రీనివాసులు గారి భూమి, **దక్షిణం:** గుర్రం వెంకట రత్నం గారి భూమి, **పడమర:** తల్లపునేని నర్సమ్మ గారి భూమి, **ఉత్తరం:** కొండ.
డి.హెచ్‌ఆర్.వాల్యు : **రూ.2,00,000/-**, అమీన వాల్యు : **రూ.2,50,000/-**
మార్కెట్ వాల్యు: రూ.**4,15,360/-**

ఐటమ్ నెం.3:
ప్రకాశంజిల్లా, పొదిలి స.డి.మర్రిపూడి మండలం, గార్లపేట గ్రామ సర్వేనెం.70/3రు లోని విస్తీర్ణం య.1-36ట్లు గల భూమికి **హద్దులు:- తూర్పు:** వలేటి జయరాం గారి భూమి, **దక్షిణం:** ముండ్లమూరి వెంకటేశ్వర్లు గారి భూమి, **పడమర:** మర్రిపూడి దారి, **ఉత్తరం:** వంక.
డి.హెచ్‌ఆర్.వాల్యు : **రూ.1,30,000/-**, అమీన వాల్యు : **రూ.1,50,000/-**, మార్కెట్ వాల్యు : **రూ.2,39,360/-**

ఐటమ్ నెం.4:
ప్రకాశంజిల్లా, పొదిలి స.డి.మర్రిపూడి మండలం, గార్లపేటగ్రామ సర్వేనెం.71/1రు లోని విస్తీర్ణం య.1-17ట్లు గల భూమికి **హద్దులు:- తూర్పు:** ముండ్లమూరి వెంకట సుబ్బయ్య గారి భూమి, **దక్షిణం:** పోరంబోకు, **పడమర:** గుర్రం సుబ్బయ్య గారి భూమి, **ఉత్తరం:** వలేటి కోటయ్య గారి భూమి.
డి.హెచ్‌ఆర్. వాల్యు: **రూ.1,00,000/-**, అమీన వాల్యు: **రూ. 1,50,000/-**, మార్కెట్ వాల్యు : **రూ.2,05,920/-**

ఐటమ్ నెం.5:
ప్రకాశంజిల్లా, పొదిలి స.డి.మర్రిపూడి మండలం, గార్లపేట గ్రామ సర్వేనెం.75/1రులోని విస్తీర్ణంయ.1-53ట్లు గల భూమికి **హద్దులు:- తూర్పు:** నల్లూరి లక్ష్మయ్య గారి భూమి, **దక్షిణం:** వంగేపురం బ్రహ్మయ్య గారి భూమి, **పడమర:** గుర్రం సుబ్బయ్య గారి భూమి, **ఉత్తరం:** వులేటి జయరాములు గారి భూమి.
డి.హెచ్‌ఆర్.వాల్యు: **రూ.1,50,000/-**, అమీన వాల్యు: **రూ.2,00,000/-**, మార్కెట్ వాల్యు : **రూ.2,69,280/-**

ఐటమ్ నెం.6:
ప్రకాశంజిల్లా, పొదిలి స.డి.మర్రిపూడి మండలం, గార్లపేట గ్రామ సర్వేనెం.94/2రులోని విస్తీర్ణం య.2-12ట్లు, మరియు సర్వేనెం.94/3రులోని విస్తీర్ణం య.1-50ట్లు వెరశి పై రెండు సర్వేనెంబర్లు కలగలిసిన ఏక ప్రదేశం య.3-62ట్లు గల భూమికి **హద్దులు:- తూర్పు:** మర్రిపూడి దారి, **దక్షిణం:** పుల్లితు చిన్న సుబ్బయ్య గారి భూమి, **పడమర:** మర్రిపూడి దారి, **ఉత్తరం:** వద్దెల నాగయ్య గారి భూమి.
డి.హచ్‌ఆర్.వాల్యు : **రూ.3,50,000/-**, అమీన వాల్యు : **రూ.4,00,000/-**, మార్కెట్ వాల్యు. సర్వేనెం.94/2: రూ.3,73,120/-, సర్వేనెం.94/2 : రూ.2,64,000/-

వేలం తేది: 08-09-2025,
ఫర్థర్ హియరింగ్ తేది:15-09-2025

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

దరిశి,
తేది: 18-08-2025

ఇట్లు: శ్రీ యం.రవీంద్రబాబు,అడ్వకేట్,
దరిశి, ప్రకాశంజిల్లా, సెల్ :7396578645

నోటీస్ అండర్ ఆర్డర్ 39,
రూల్ 1& 2 ఆఫ్ సి.పి.సి.
మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. NO:849/2025
O.S. NO:59/2018

బోడిపోగు ప్రభుదాస్ ... పిటిషనర్ /వాది
వర్సెస్
బోడిపోగు కొండలరావు వగైరాలు ... రెస్పాండెంట్స్/ ప్రతివాదులు

To,
20వ రెస్పాండెంట్:
బోడి పోగు సువార్తమ్మ,
భర్త లేట్ కొండలరావు, హిందువు
వయసు 55 సం.
21వ రెస్పాండెంట్:
బోడిపోగు ప్రభు కుమార్,
తండ్రి లేట్ కొండలరావు, హిందువు
వయస్సు 32సం. సాకిన్ కూచిపూడి గ్రామం,
మర్రిపూడి మండలం.
22వ రెస్పాండెంట్:
బోడిపోగు సుచరిత, భర్త లేట్ రాజేష్,
సాకిన్ జయవరం గ్రామం,
టంగుటూరు మండలం ప్రకాశం జిల్లా.

పై నెంబర్ పిటిషన్ పరిహారం కోరి వాది మీ పైన దావా దాఖలు చేసి ఉన్నారు. కనుక మీకు ఆక్షేపణలు ఉన్నచో తేదీ:09-09-2025 దిన ఉదయం 10:30 గంటలకు మీరు స్వయంగా గాని, ప్లీడర్ గారి ద్వారా గాని పై వారి కోర్టు ఎదుట హాజరై తెలుసుకొనవలెను. లేనిచో మిమ్ములను ఎక్స్ పార్టీగా తీర్మానించబడునని తెలుసుకోనేది.

// కోర్టు వారి ఉత్తరువుల మేరకు //
వాయిదా తేదీ : 09-09-2025

బోడేగారి వెంకటేశ్వర్లు,
వాది తరుపున అడ్వకేట్,
పొదిలి ప్రకాశం జిల్లా.
Cell :9985436689

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. No:310/2025
in
O.S. No:57/2025

దామా మల్లికార్జునరావు ... పిటిషనర్/ వాది
వర్సెస్
గోగినేని సింధు మరియు వగైరా
...రెస్పాండెంట్స్/ ప్రతివాదులు

To,
గోగినేని సింధు,
భర్త దామావెంకట్రావు, 30సం,
గృహిణి, రాజంపల్లి గ్రామం,
దర్శి మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు పిటిషన్లలో మీ హాజరు నిమిత్తం శ్రీకోర్టువారు మీకు ఎన్నిమార్లు నోటీసులు పంపించి నను తీసుకొనక కాలయాపన చేయుచు న్నందున శ్రీ కోర్టు వారు మీ నోటీసు నిమిత్తం వాయిదా తే:08-09-2025ది అయిఉన్నది.కావున పై తేదీ ఉదయం 10:30 గంటలకు మీరు స్వయంగా గాని లేక లాయర్ గారి ద్వారా గాని శ్రీకోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని మీకు తెలియజేయడ మైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తరువుల మేరకు //
వాయిదా తేదీ:08-09-2025 ఇట్లు

ఎస్.ఎం.బాషా,
వాది తరుపు అడ్వకేట్,
పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్ :9949435269.

మహారాజ శ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
O.S.No.1113/2019

UCO బ్యాంక్, ఒంగోలు బ్రాంచ్
రిప్రజంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్ ....వాది
మరియు
బ్రాండ్ క్లబ్, ఒంగోలు రిప్రజంటెడ్ బై ఇట్స్
ప్రొప్రయటరిక్స్ సుగాసి మేఘనా ప్రియదర్శిని
మరొకరు .....ప్రతివాదులు

To:
D1) Brand Clud, Ogole
Rep. by its Proprietrix Sugasi Medhana
Priyadarshini Wife of Mahesh,
R/o.Door No.7-116. Srinivasa Colony
Kumool Road, Ongole Town,
Prakasam District.

పై కేసులో మీకు నోటీసు నిమిత్తం అనేక పర్యాయాలు రిజిష్టరు పోస్టుద్వారా మరియు కోర్టు ద్వారా నోటీసులు పంపిననూ తీసుకొనక కాల యాపన చేయుచున్నందున, కోర్టువారి వుత్తర్వుల ప్రకారం ఈ పేపరు ద్వారా మీకు నోటీసులు పంపడ మైనది. కావున మీరు తే 29-08-2025వ దీన పై కోర్టువారి ఎదుట ఉదయం 10-30 గంటలకు స్వయంగా గాని, లాయరు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియడల మీ పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలంగా తెలియపరచటమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేది : 29-08-2025

ఇట్లు
బొడ్డు రామలింగం
వాది తరఫున న్యాయవాది

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A 505/2025 in I.A 506/2025 in
I.A 507/2025 in I.A 600/2025 in
I.A 601/2025 in I.A 602/2025 in
O.S.157/2010

తిమ్మిశెట్టి శ్రీనివాసులు .. పిటిషనర్/ వాది
యెదరి
కంచర్ల వెంకటేశ్వర్లు మరియొకరు చనిపోతే వారి వారసులు ..రెస్పాండెంట్స్/ప్రతిపాదిత ప్రతివాదులు

టు,
1వ రెస్పాండెంట్/1వ ప్రతివాది
కంచర్ల వెంకటేశ్వర్లు చనిపోతే వారసులు
3)కంచర్ల పద్మావతి భర్త శ్రీనివాసులు
4)కంచర్ల నవ్య తండ్రి శ్రీనివాసులు
5)కంచర్ల వివేక్ తండ్రి శ్రీనివాసులు
2వ రెస్పాండెంట్/2వ ప్రతివాది
కంచర్ల వెంకటరమణ చనిపోతే వారసులు
6) కంచర్ల లక్ష్మీ భర్త వెంకటరమణ
7) కంచర్ల గౌతమ్ తండ్రి వెంకటరమణ
8) కంచర్ల దివ్య తండ్రి వెంకటరమణ
పై వారందరి నివాసం
హౌస్ నెం 2-5-1, కశెట్టి వారి స్ట్రీట్,
గిద్దలూరు టౌన్ మరియు మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావా మరియు పిటిషన్ లో మీపై పరిహారం కొరకు దాఖలు చేసి యున్నందున, మీకు నోటీసు నిమిత్తము 22-08-2025 తేదికి వాయిదా వేసియున్నారు.కనుక తేదీ:22-08-2025 ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా కానీ, మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో సంజాయిషీ చెప్పుకోవలసియున్నది. లేని యెడల మీ పరోక్షమందు దావా మరియు పిటిషన్‌ను విమర్శించి తీర్మానించ బడును

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేదీ: 22-08-2025

ఇట్లు
కాకునూరి హిమశేఖరరెడ్డి,
పిటిషనర్ పరం న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

పబ్లిక్ నోటీసు
ఒంగోలు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో
GWOP 16/2025

తుపాకుల సుబ్రహ్మణ్యం ..... పిటిషనరు
వర్సెస్
NiL .....రెస్పాండెంట్

ఒంగోలు గ్రామ కాపురస్తులు (లేట్) తుపాకుల వెంకటేశ్వరరావు గారి కుమారులు1) తుపాకుల ప్రవీణ్ 2) తుపాకుల దైవ ప్రసన్నరాజు వారలు మైనర్లు అయినందున వారి యొక్క సంరక్షణ కొరకు అనగా విద్య వైద్య వగైరాలకు గాను వారి పేరున ఉన్న ఈ క్రింది షెడ్యూలు ఆస్తిని వారి తరపున వారికి గార్డియన్‌గా బాబాయి (పెటర్నల్ అంకుల్) అయిన పిటిషనరు విక్రయించుటకు పర్మిషన్ కోరుచూ పై నెంబర్‌న పిటిషన్ దాఖలు చేసినారు ఈ విషయం గురించి ఎవరికైనా ఎలాంటి ఆక్షేపణలు ఉన్నవారు తేది 29-08-2025న ఉదయం 10 గంటల 30 నిమిషాలకు పైకోర్టులో స్వయంగా గాని అడ్వకేట్ గారి ద్వారా గాని హాజరై తెలుపునవలసినది లేని యెడల ఎవరికి ఎలాంటి ఆక్షేపణలు లేవని పరోక్షముగా తీర్మానించబడునని యావన్మంది ప్రజానీకానికి తెలియజేయడమైనది.

షెడ్యూలు

Prakasam District - Ongole Sub Registration Ongole Municipal Corporation area -Mukthinuthalapadu village Sy.No.17 - an extent of 120 Sq.yards in Plot No.3 out of an extent of Ac.0-83 cents residential site nearest house Door No.1-10 is being bounded by
East: 25 feet width road- This side 15 feet
South: Land of Plot No.2-This side 72 feet
West: Others land- this side 15 feet
North: Part of Plot No.3, lands of Nataru Janardhanthis side 72 fee

వాయిదా తేది : 29-08-2025
// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
నీలం పద్మలత
అడ్వకేట్, ఒంగోలు
సెల్ : **7013607898**

ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఉద్యమాలు

ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమాదేవి

ప్రజాశక్తి-కొండపి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రజా ఉద్యమాలను ఉధృతం చేయాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి. రమాదేవి పిలుపునిచ్చారు. ఐద్వా ప్రకాశం జిల్లా13వ మహాసభల సందర్భంగా మంగళవారం మహిళా ప్రదర్శన నిర్వహించారు. గుడిపల్లి చందు కళ్యాణ మండపం వద్ద నుంచి ఆర్‌టిసి బస్టాండ్ సెంటర్ వరకూ కళారూపాలతో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం బస్టాండ్ సెంటర్‌లో ఐద్వా మండల కార్యదర్శి విశ్రాంతి అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించారు. సభలో తొలుత సావిత్రి బాపూలే, ఎక్కడమ్మా నువ్వు లేనిది అనే అభ్యుదయ గీతాలకు బాలికలు ప్రదర్శించిన నుత్యరూపకాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమాదేవి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ వర్గాలకు రాయితీలను ఇస్తూ సామాన్యుల ప్రయోజనాలను

మాట్లాడుతున్న ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి

విస్మరిస్తుందన్నారు. దేశవ్యాప్తంగా మహిళలు, మైనారిటీలు, బలహీన వర్గాలపై దాడులు జరుగుతుంటే అరికట్టడంలో విఫలం చెందిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో విఫలమైందని విమర్శించారు. అదానీ కంపెనీతో కుమ్మక్కై స్మార్ట్ మీటర్లు బిగిస్తూ ప్రజలపై భారాలు మోపుతుందన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు జివి.కొండారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పోలవరం, బనకచర్ల ప్రాజెక్టుల నిర్మాణం పేరుతో జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. సూపర్ సిక్స్ పథకాల గురించి ఊదర కొడుతూ ప్రజల సమస్యలను గురించి పట్టించుకోవడం లేదన్నారు. ఉద్యోగాల కల్పన, విద్యా వైద్య సౌకర్యాల మెరుగుదల గురించి ఆలోచించడం లేదని చెప్పారు. ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి మాట్లాడుతూ జిల్లాలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కోసం ఐద్వా మహిళలను సంఘటితపరిచి పోరాడుతుందన్నారు. సభలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షుడు కెజి. మస్తాన్, రైతు సంఘం నాయకులు మల్లెల కొండయ్య, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సయ్యద్ షర్మిల, జిల్లా ఆఫీస్ బేరర్లు నేరుసుల మాలతి, ఊసా రాజ్యలక్ష్మి, జి.ఆదిలక్ష్మి, కె. లక్ష్మీ ప్రసన్న, డి.శారా తదితరులు పాల్గొన్నారు.

కాలభైరవ ఆలయంలో నాగప్రతిష్ట

ప్రజాశక్తి-టంగుటూరు

జరుగుమల్లి మండలం కె. బిట్రగుంటలో ప్రసిద్ధిగాంచిన కాలభైరవ స్వామి దేవాలయంలో నాగ ప్రతిష్ట మహోత్సవం మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఐదుగురు ఋత్వికుల చేత నిర్వహించినట్లు పురోహితుడు బరువురి మురళీకృష్ణ తెలిపారు. అంగారక దోషాలు, శత్రుబాధ, రుణబాధ, అన్యోన్య దాంపత్యం , సంతానం, గర్భస్థ దోషాలు తొలగిపోవడానికి నాగప్రతిష్ట, కాలసర్ప దోష, అపసవ్య కాలసర్ప దోషాలు నిర్వహి ంచినట్లు మురళీకృష్ణ శర్మ తెలిపారు. నాగ ప్రతిష్ట మహోత్సవాన్ని ఒంగోలుకు చెందిన చలువాది పవన్ కుమార్ దంపతులు నిర్వహించినట్లు మురళి కృష్ణ తెలిపారు.

నేటి నుంచి కళా ఉత్సవాలు

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 28వ రాష్ట్ర మహాసభల సందర్భంగా ఈనెల 20 నుంచి 24 వరకూ ఒంగోలులో నిర్వహిస్తున్న కళా ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షుడు చంద్ర నాయక్, ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆర్. రామకష్ణ, విజయవాడ బుక్ ఫెస్టివల్ అధ్యక్షుడు మనోహరనాయుడు కోరారు. ఒంగోలు పివిఆర్ హైస్కూల్ ఆవరణలో ఉత్సవాలకు సంబంధించిన బ్రోచర్‌ను మంగళవారం విడుదల చేశారు. సిబిఎన్ రీడింగ్ రూమ్ ఆవరణలో కళాకారుల ఆట, పాట, మాట కార్యక్రమంతో ఉత్సవాలు ప్రారంభమవుతాయని నిర్వాహకులు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా అనేక మంది ప్రజా కళాకారులు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ వేడుకల్లో సినీ, సాహిత్య రంగ ప్రముఖులు వందేమాతరం శ్రీనివాస్, గోరేటి వెంకన్న, నల్లూరి వెంకటేశ్వర్లు, తమ్మారెడ్డి భరద్వాజ, జయరాజు, బాబ్జి, మాదాల రవి, మద్దినేని రమేష్ తదితరులు పాల్గొననున్నట్లు వారు పేర్కొన్నారు.

కొవ్వొత్తులతో ర్యాలీ

ప్రజాశక్తి-కొండపి

ఎన్‌డిఎ ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గాలు, ఓటరు జాబితాపై భారతీయ ఎలక్షన్ కమిషన్ చేస్తున్న జిమ్మిక్కులకు వ్యతిరేకరంగా రాజ్యాంగ పరిరక్షణ పోరాటానికి కాంగ్రెస్ పార్టీ యువ నేత రాహుల్ గాంధీ యాత్రకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి శ్రీపతిసతీష్ ఆధ్వర్యంలో మంగళవారం కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక అంబేద్కర్ బొమ్మ సెంటర్ వద్ద నుంచి తహాశీల్దారు , ఎంపిడిఒ కార్యాలయం వీదుగా బస్టాండ్ సెంటర్ వరకూ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీపతి సతీష్ మాట్లాడుతూ బీహార్ రాష్ట్రంలోనే 65 లక్షల మంది ఓటర్లను తొలగించినట్లు తెలిపారు. జీవించి ఉన్న వారిని మృతుల జాబితాలో చేర్చి వారి ఓట్లను తొలగించినట్లు తెలిపారు. బిజెపికి అరుకులైన ఓట్లను లక్షల్లో చేర్చినట్లు తెలిపారు. రాహుల్ గాంధీ ఓటరు డిజిటల్ లిస్ట్ అడిగితే ఇవ్వలేదని తెలిపారు. ఎలక్షన్ కమిషన్ మోసాలను ఎండగడుతున్న రాహుల్ గాంధీకి దేశ ప్రజలు సాహెూ అంటున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు కాకర్లపూడి వేణుగోపాలరావు, కాంగ్రెస్ పార్టీ జరుగుమల్లి మండల అధ్యక్షుడు చెన్నారెడ్డి వెంకటేశ్వర్లు, టంగుటూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బడుగు శశి కుమార్, టంగుటూరు మండల నాయకులు గంగుల పోలయ్య, మరిపూడి మండల నాయకులు కమలాకర్ రావు,కొండపి మండల నాయకులు బి. బాలకోటయ్య, తమ్మిశెట్టి సుధాకర్, రవి సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

'స్త్రీ శక్తి'తో బస్సుల్లో రద్దీ

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ : స్త్రీ శక్తి పథకానికి రోజురోజుకు రద్దీ పెరుగుతోంది. ఈనెల 16 న 57వేల మంది, 17న 83 వేలు, 18న 93 వేల మంది ప్రయాణికులు ఆర్‌టిసి బస్సుల్లో ప్రయాణించినట్లు అధికారులు ధ్రువీకరించారు. ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా ప్రకాశం జిల్లాలోని ఐదు డిపోల పరిధిలో పలు రూట్లలో షెడ్యూల్ ప్రకారం బస్సులు తిప్పుతున్నట్లు ఆర్టీసీ రీజనల్ మేనేజర్ జి. సత్యనారాయణ తెలిపారు.

నిత్యావసరాలు అందజేత

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ : ప్రపంచ మానవత దినోత్సవం సందర్భంగా మానవత సేవా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పేదలకు మంగళవారం నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. సంస్థ చైర్మన్ మారెళ్ళ సుబ్బారావు ఆధ్వర్యంలో దాత మేడిశెట్టి సుబ్బారావు ఆర్థిక సహకారంతో నిత్యావసర వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా మారెళ్ల సుబ్బారావు మాట్లాడుతూ సేవలో లభించే ఆత్మసంతప్తి మరెక్కడా దొరకదన్నారు. సేవ చేయడం వల్ల మానవుడి ఆయుషు పెరుగుతుందన్నారు. పేదలకు అండగా అన్ని వర్గాలకు మానవత సేవా సంస్థ తోడ్పాటును అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నైనాల రామకష్ణ, సర్దార్ బాషా నేరెళ్ల శ్రీనివాసరావు, చిక్కాల కిరణ్ కుమార్, గొల్లపూడి రవి, శ్రీనివాసరావు, దివ్య, షహనాజ్, సూర్య తదితరులు పాల్గొన్నారు.

ప్రాణాలను బలిగొన్న ఈత సరదా

పునుగోడు చెరువులో దిగి ఇద్దరు యువకులు మృతి

ప్రజాశక్తి -కనిగిరి

బి. శివప్రసాద్ (ఫైల్)

గౌతమ్(ఫైల్)

ఈత సరదా ఇద్దరు యువకుల ప్రాణాలను బలిగొంది. ఈ ఘటన పునుగోడు రిజర్వాయర్‌లో ఆలస్యంగా మంగళవారం వెలుగు చూసింది. పోలీసుల కథనం ప్రకారం... కనిగిరి పట్టణంలోని నక్కలతిప్పకు చెందిన బొందలపాటి శివప్రసాద్ (19), కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని శంఖవరానికి చెందిన ఏనుగంటి గౌతమ్ (17) అనే యువకులు ఈనెల 17న సిఎస్ పురం మండలంలోని భైరవకోన జలపాతం చూసి వస్తామని చెప్పి ఇంటి నుంచి వెళ్లారు. మంగళవారం ఉదయం కనిగిరి మండలం పునుగోడు గ్రామస్తులు కొందరు కనిగిరి ఎస్ఐకి ఫోన్ చేసి పునుగుడు చెరువులో రెండు మృతదేహాలు నీటిపై తేలాడుతున్నట్లు సమాచారం అందించారు. దీంతో కనిగిరి డిఎస్‌పి సాయి ఈశ్వర్ యశ్వంత్ , సిఐ షేక్ ఖాజావలి , ఎస్ఐ శ్రీరామ్ , తహాశీల్దారు రవిశంకర్ ఘటనా స్థలానికి చేరుకున్నారు. చెరువులో తేలాడుతున్న మతదేహాలను బయటకు తీయించారు. మృతులు శివ ప్రసాద్, గౌతమ్‌గా నిర్ధారించి వారి కుటుంబ సభ్యులకు సమాచారాన్ని అందించారు. కుటుంబ సభ్యులు ఘటన స్థలానికి చేరుకుని బోరున విలపించారు. అనంతరం మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి

ప్రజాశక్తి- ఒంగోలు సబర్బన్

అనుమానాస్పద స్థితిలో ఓ యువకుడు మృతి చెందిన ఘటన ఒంగోలు నగరంలోని ఓ లాడ్జిలో చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం... ప్రకాశం జిల్లా ముండ్లమూరు మండలం పసుపుగల్లు గ్రామానికి చెందిన కీర్తి ఆంజనేయులు (21) అనేయువకుడు ఒంగోలులోని గుంటూరు రోడ్డులోనున్న ధరణి రెసిడెన్సీ లాడ్జిలో ఫ్యాన్ కు ఉరి వేసుకుని మతి చెందినట్లు లాడ్జి నిర్వాహకులు మంగళవారం ఉదయం పోలీసులకు సమాచారం అందించారు. టూటౌన్ ఎస్ఐ యు. పున్నారావు ఘటన స్థలాన్ని పరిశీలించారు. మతుడి బంధువులకు సమాచారం అందించారు. మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్ హాస్పిటల్‌కు తరలించారు.

ఆంజనేయులు మృతిపై
అనుమానాలు వ్యక్తం చేస్తున్న బంధువులు

ఆంజనేయులు మృతి పట్ల వారి బంధువులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మృతుడి గదిలో మద్యం బాటిల్, ఒక గ్లాసు, నాలుగు చిప్స్ ప్యాకెట్ లు ఉన్నట్లు గుర్తించారు. మతుడికి మద్యం అలవాటు లేదని బంధువులు చెబు తున్నారు. సిసి కెమెరా ఫుటేజీ అడిగితే లాడ్జి నిర్వాహకులు పొంతన లేని సమాధానం చెబుతున్నట్లు వారు ఆరోపించారు. మతుడు ఆంజనేయులుఉద్యోగ రీత్యా నాలుగు రోజుల క్రితం హైదరాబాద్ వెళ్లినట్లు వారు పేర్కొన్నారు. ఒంగోలు వచ్చిన విషయం పోలీసులు చెప్పే తమకు తెలియదని వారు పేర్కొన్నారు.మతుడిది హత్యా? లేక ఆత్మహత్యా? అనే విషయం పోస్టుమార్టం నివేదిక వస్తేకాని తెలియదు.

మృతి చెందిన ఆంజనేయులు

వాహనం నుంచి జారి పడి యువకుడు దుర్మరణం

ప్రజాశక్తి- కనిగిరి

డీజే వాహనం నుంచి ప్రమాదవశాత్తు జారిపడిన ఘటనలో ఓ యువకుడు దుర్మరణంచెందాడు. ఈ ఘటన కనిగిరి మండలం ఎన్. గొల్లపల్లి సమీపంలో సోమవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం..సిఎస్‌పురం మండలంలో నిర్వహించిన వివాహ వేడకల్లో డీజే ఏర్పాటు చేశారు. వివాహం అనంతరం డీజే వాహనం తిరిగి కనిగిరి వస్తుంది. అదే సమయంలో ఆ వాహనంలో ఉన్న కనిగిరి మండలం చిన ఇర్లపాడుకు చెందిన మహేష్ (17) యువకుడు ప్రమాద వశాత్తు జారి అదే వాహనం కిందపడి మతి చెందాడు. ప్రమాదం గురించి సమాచారాన్ని తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యా సామగ్రి అందజేత

ప్రజాశక్తి-చీమకుర్తి

మండల పరిధిలోని నిప్పట్లపాడు మెయిన్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గార్లపాటి శ్రీనివాస బాబు, మౌనిక దంపతులు తమ కుమార్తె శ్రీనిక పుట్టినరోజు సందర్భంగా విద్యా సామగ్రి, ఆట వస్తువులు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా దాత శ్రీనివాసు బాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు బాగా పనిచేస్తున్నాయన్నారు. తమ సహకారం ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గార్లపాటి శ్రీనివాస బాబు దంపతులను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, రంగనాయకులు, ఉపాధ్యాయుడు బొడ్డు బ్రహ్మయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న యూనియన్ నాయకులు

ఫొటోగ్రాఫర్స్ దినోత్సవం

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండలో ప్రపంచ ఫొటోగ్రాఫర్స్ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కెమెరా సష్టికర్త జోసెఫ్ నైస్‌ఫోర్ నెపిక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఫొటో గ్రాఫర్స్ యూనియన్ అధ్యక్షుడు రాజేష్ , వైస్ ప్రెసిడెంట్ మధు, కార్యదర్శి శ్రీకాంత్, గౌరవాధ్యక్షుడు జాకీర్ హుస్సేన్, సాయి కోటి, రవీంద్ర, ఫొటో గ్రాఫర్లు పాల్గొన్నారు.

ఉపాధి కోల్పోయిన ఆటో డ్రైవర్లను ఆదుకోవాలి

మాట్లాడుతున్న సిఐటియు అధ్యక్షులు సిహెచ్ మణిలాల్

ప్రజాశక్తి - రేపల్లె

ఉచిత బస్సులు వల్ల ఉపాధి కోల్పోతున్న ఆటో డ్రైవర్లకు వాహనమిత్ర పథకం ద్వారా రూ.25వేల ఆర్థిక సహాయం చేసి ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ డిమాండ్ చేశారు. స్థానిక బస్టాండ్ వద్ద నుండి ఆటో డ్రైవర్లు ఆటోలతో పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద రోడ్డు మీద ఆటోలు నిలిపి నిరసన తెలిపారు. అనంతరం తహశీల్దారు కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం ఆటోడ్రైవర్ల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు. ఇప్పుడు ఆటో డ్రైవర్ల సంఘాలతో చర్చిస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు. ఆటో డ్రైవర్లకు జరిగే నష్టానికి ఇంతవరకు ప్రభుత్వం వద్ద ఎలాంటి అంచనాలు లేవనేది ప్రభుత్వ పెద్దలు చేసే ప్రకటనల ద్వారా అర్థం అవుతుందని అన్నారు. రాష్ట్రంలో 12లక్షల మంది ఆటో డ్రైవర్లు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. వారి ఉపాధి గురించి ప్రభుత్వం ఎక్కడా మాట్లాడటం లేదని అన్నారు. తమ సొంత పెట్టుబడితో ఫైనాన్స్ కిస్తీలు చెల్లించుకుంటూ ఇంధనం, స్పేర్ పార్ట్స్, ఆర్టీఓ చార్జీలు, ఇతర పెనాల్టీల ద్వారా రూ.కోట్ల ఆదాయం రాష్ట్ర ప్రభుత్వం పొందుతుందని అన్నారు. ఆటో డ్రైవర్లకు ఎటువంటి సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టలేదని అన్నారు. ఆటో సంక్షేమ బోర్డు గురించి ప్రభుత్వం నోరు మెదపడం లేదన్నారు. యువగళం పాదయాత్రలో లోకేష్ ఆటో డ్రైవర్స్ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ నేటికి నెరవేరలేదన్నారు. కార్యక్రమంలో సిఐటియు, ప్రజా సంఘాల నాయకులు కెవి లక్ష్మణరావు, కె రమేష్, డి ఆగస్టీన్, ఆటో డ్రైవర్స్ యూనియన్ (సిఐటియు) అనుబంధ యూనియన్ నాయకులు యర్రగళ్ల వాసు, పి విజయ్, బి నాగరాజు, మాణిక్యరావు, రవీంద్ర, బాబురావు పాల్గొన్నారు.

బాపట్ల : ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణంతో ఆటోల్లో ప్రయాణించే సంఖ్య తగ్గడంతో ఆటోలపై వచ్చే ఆదాయం పెట్రోలు ఖర్చులకు చాలడం లేదని ఆటో కార్మిక శక్తి యూనియన్ జిల్లా అధ్యక్షులు జి పూర్ణచంద్ర రావు అన్నారు. పట్టణంలో ఆటోలతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఆటో డ్రైవర్ల జీవనం ప్రశ్నార్థకంగా మారిందన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణం 'పథకం ఆటో డ్రైవర్ల జీవనానికి ముప్పుగా మారిందన్నారు. డిగ్రీలు చదివిన నిరుద్యోగులు సైతం ఆటోలతో ఉపాధి పొందుతున్న నేపథ్యంలో ఉచిత ప్రయాణం ఆటో డ్రైవర్లపై తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు. ఆటోలనే నమ్ముకుని జీవించే తమకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం తహశీల్దారు షేక్ సలీమాకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మణి, రత్నపాల్, డేవిడ్, కోటేశ్వరరావు, ఖాసిం పాల్గొన్నారు.

తహశీల్దారుకు వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

సిపిఎం అభిమాని సీతారామయ్య మృతి

ప్రజాశక్తి - రేపల్లె

సిపిఎం అభిమాని బోయపాటి సీతారామయ్య (87) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. జగన్ కాలనిలో ఆయన నివాసం వద్ద సిపిఎం నేతలు జెండా కప్పి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ సుదీర్ఘ కాలం స్థానిక సిపిఎం కార్యాలయంలో నివాసం ఉంటూ గతంలో సిపిఎం నిర్వహించిన అనేక పోరాటాల్లో చురుకుగా పాల్గొన్నాడని గుర్తు చేసుకున్నారు. తాను నమ్మిన కమ్యూనిస్టు సిద్ధాంతం కోసం, సమ, సమాజ స్థాపన కోసం సిపిఎంలో క్రమశిక్షణగా ఉండేవారని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం నేతలు కెవి లక్ష్మణరావు, కె రమేష్, డి ఆగస్టీన్, కె సాయిప్రసాద్ పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న నాయకులు

నిరసన వ్యక్తం చేస్తున్న చీరాల ప్రతినిధులు

బాపట్ల జిల్లాకు 'దుగ్గిరాల' పేరు పెట్టాలి

ప్రజాశక్తి - చీరాల

స్థానిక మసీదు సెంటర్లో బాపట్ల జిల్లాను 'దుగ్గిరాల గోపాలకృష్ణయ్య' జిల్లాగా పేరు మార్చాలని, చీరాలను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ చీరాల కేంద్ర జిల్లా జెఏసి కన్వీనర్ డాక్టర్ తాడివలస దేవరాజు ఆధ్వర్యంలో మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 29న బాపట్ల కలెక్టర్ కార్యాలయంలో అర్జీలు స్వీకరించేందుకు జిల్లాల పునర్విభజన మంత్రుల సంఘం రానున్నదని తెలిపారు. కావున చీరాలను జిల్లా కేంద్రంగా చేస్తూ బాపట్ల జిల్లాకు 'ఆంధ్రరత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్య' పేరు పెట్టాలనే నినాదంతో చీరాలలోఇన అన్ని రాజకీయ పార్టీలు, వ్యాపార సంఘాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల నాయకులు అందరూ కలిసి వచ్చి అర్జీల రూపంలో తెలియ చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా కార్యదర్శి బత్తుల శామ్యూల్, ప్రజా సంఘ నాయకులు మేడ వెంకట్రావు, శీలం రవి, జనసేన నాయకులు జి శివప్రసాద్, బిసి ఫెడరేషన్ నాయకులు ఊటుకూరి వెంకటేశ్వర్లు, మైనార్టీ నాయకులు జిలానీ, నాయి బ్రాహ్మణ సేవ సంఘం నాయకులు సత్యనారాయణ, వెంకటస్వామి, సత్యం, ఎస్సి సెల్ నాయకులు చిట్టి బాబు, సీనియర్ సిటిజన్ నాయకులు హరి హరరావు, రామారావు, రైతు సంఘ నాయకులు, వివిధ ప్రజా సంఘ నాయకులు పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న దృశ్యం

పేదల ఆరోగ్యానికి భరోసా

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

కార్పొరేట్ స్థాయి వైద్యం పేదలకు అందించాలనే లక్ష్యంతో సీఎం చంద్రబాబు సిఎం సహాయ నిధి ద్వారా భరోసా కల్పిస్తున్నారని శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు క్యాంపు కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. పర్చూరు నియోజకవర్గంలోని చెరుకూరుకు చెందిన షేక్ జుల్ఫికర్ అలీ భుట్టోకు రూ.1లక్ష, ఇంకొల్లు మండలం నాగండ్లకు చెందిన గర్నెపూడి మేఘనకు రూ.1.75లక్షలు, పర్చూరుకు చెందిన నాగళ్ళ దివ్య జ్యోతికి రూ.1.75లక్షలు, యద్దనపూడి మండలం పూనూరుకు చెందిన గన్నమనేని వెంకటరత్నంకు రూ.70వేల విలువైన చెక్కులను అందజేశారు.

రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

నియోజకవర్గంలో 174 రకాల బిటి, డొంక రోడ్ల నిర్మాణానికి రు.51 కోట్లు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకం కింద నిధులు మంజూరైనట్లు శాసన సభ్యులు నక్కా ఆనందబాబు తెలిపారు. పంచాయతీరాజ్ అధికారులతో గుంటూరులోని తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లె పండుగలో భాగంగా ఫేజ్1, ఫేజ్2లో బీటీ రోడ్లు, డొంక రోడ్లు కలిపి 174 పనులకు రూ.51కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రారంభించిన పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. నాబార్డ్ కింద 3 పనులకు రూ.3.2 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. వాటిని తక్షణమే ప్రారంభించాలని అన్నారు. డిఎంఎఫ్ కింద 3 పనులు టెండర్ దశలో ఉన్నాయని తెలిపారు. రూ.3.3 కోట్ల టెండర్లను వెంటనే పూర్తి చేసి పనులు ప్రారంభించాలని చెప్పారు. 12 ప్రధాన పనులు గుర్తించామని, వాటిని సిఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి అవసరమైన నిధులు సాధిస్తానని చెప్పారు.

అధికారులతో సమీక్షిస్తున్న ఆనందబాబు

ఎస్‌టిఒ ఖాదర్ బాషాను సత్కరిస్తున్న దృశ్యం

ఎస్‌టిఒ ఖాదర్‌బాషాకు సత్కారం

ప్రజాశక్తి - అద్దంకి

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ జె వెంకట మురళి చేతుల మీదుగా ఎస్‌టిఒ ఎస్‌కె అబ్దుల్ ఖాదర్ భాషా ఉత్తమసేవా పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా ఏపి విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా కోశాధికారి పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వి సునీత, కె శ్రీనివాస్, బి శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు.

మధుర జ్ఞాపకాలు బంధించే శక్తి ఫోటోగ్రఫీదే

ప్రజాశక్తి - బాపట్ల

మధురమైన తీపి జ్ఞాపకాలను ఛాయాచిత్ర రూపంలో బంధించే శక్తి ఒక్క ఫోటోగ్రఫికే ఉందని పట్టణ సిఐ ఆర్ రాంబాబు అన్నారు. ప్రగతి ఫోటోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్స వం పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హాల్లో మంగళవారం నిర్వహించారు. ఫోటోలు ఎన్నో భావాల దర్పణంగా నిలుస్తాయని అన్నారు. తహశీల్దారు సలీమా మాట్లాడుతూ మారుతున్న కాలమాన పరిస్థితుల దృష్ట్యా అధికారికంగా, అనధికారికంగా ఫోటోలు సాక్షిభూతంగా నిలుస్తున్నాయని అన్నారు. ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు, బాలింతలకు పండ్లు పంపిణీ చేశారు. ఫోటోగ్రఫీ పోటీల్లో సూర్యలంక బీచ్ ఫోగ్రాఫర్ వీర బాబుకు ప్రథమ బహుమతి, రాజు స్టూడియో నాగరాజుకు రెండవ బహుమతి, కర్లపాలెం నిరంజన్ కుమార్‌కు మూడవ బహుమతి, ప్రశంశా పత్రాలు అందజేశారు. ఎం సుధాకర్ అధ్యక్షత వహించిన సభలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రత్నగుప్తా (బాబు), ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వెజండ్ల శ్రీనివాసరావు, ఫోటో గ్రాఫర్స్ జ్యోతి స్టూడియో కృష్ణ, రాజా స్టూడియో కృష్ణ, జయరావు, రావి మల్లేశ్వరరెడ్డి, వెంకటరావు, ఏడుకొండలు, నాగిరెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐ రాంబాబు

పారిశుధ్య పనులు పర్యవేక్షిస్తున్న రఘునాథరెడ్డి

యుద్ధ ప్రాతిపదికన పారిశుధ్య పనులు

ప్రజాశక్తి - బాపట్ల

పట్టణంలో పారిశుద్య పనులు యుద్ధ ప్రాతిపదికన చేస్తున్నట్లు కమిషనర్ రఘునాథరెడ్డి చెప్పారు. ఇటీవల కురిసిన వర్షాలకు పల్లపు ప్రాంతాల్లో నిలిచిన నీటిని యుద్ధ ప్రాతిపదికన తొలగించాలని మునిసిపల్ సిబ్బందిని ఆయన ఆదేశించారు. పట్టణంలోని 3వ వార్డు ప్రాథమిక పాఠశాలను ఆయన మంగళవారం సందర్శించారు. ఇళ్ల మధ్య ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు జారీ చేసి ఆయా స్థలాల్లో నిలిచిన వర్షపు నీటిని తొలగించి వాటి ఖర్చులను స్థలం యజమానుల నుండి వసూలు చేయాలన్నారు. దోమలు నివారించేందుకు ఆయిల్ బాల్స్ ఉంచి యాంటీ లార్వా పిచికారి చేయాలని అన్నారు. పాఠశాలకు వచ్చే విద్యార్థులు నిరుపేద కుటుంబాలకు చెందిన వారు కావడంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి4 బంగారు కుటుంబాల దత్తత ద్వారా తన సొంత ఖర్చులతో ఒక టీచర్‌ను పెట్టి విద్యార్థులకు ట్యూషన్ ఏర్పాటు చేస్తామన్నారు. 11వ వార్డు ఇందిరానగర్‌లో ఇళ్ల మధ్య చేరిన వర్షపు నీటిని కచ్చా కాలువ ద్వారా డ్రైనేజీలోకి మళ్ళించే పనులు ఆయన దగ్గరుండి పర్యవేక్షించారు. అనంతరం గడియార స్తంభం వద్ద గల ఖాళీ స్థలాన్ని శుభ్రం చేయించారు. ఆయన వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, ఇంజనీరింగ్ సిబ్బంది ఉన్నారు.

మొక్కలు నాటి కాలుష్యం నుండి కాపాడండి

ప్రజాశక్తి - బాపట్ల

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ చైర్మన్ డాక్టర్ శరత్ బోస్ కోరారు. ప్రపంచ మానవత్వపు దినోత్సవం సందర్భంగా పట్టణంలోని హిందూ స్మశాన వాటికలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆయన మంగళవారం ప్రారంభించారు. పర్యావరణ పరిరక్షణలో మొక్కల ప్రాధాన్యత వివరించారు. ప్లాస్టిక్ సమూలంగా నిర్మూలించి పుడమికి పచ్చదనం కోసం మొక్కలు నాటితేనే భావితరాలను కాలుష్య కోరల నుండి కాపాడగలమని అన్నారు. కార్యక్రమంలో కరణం రవీంద్ర, కోలాసుబ్బారావు, అల్లాడి రాజకుమార్, జివిఎల్ మోహన్ గౌడ్, ఎం ప్రసన్నాంజనేయులు, ఎకో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న శరత్ బోస్

సమాజం అభివృద్ధి చెందాలంటే..

మహిళలు చైతన్యవంతం కావాలి

ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రమాదేవి

మాట్లాడుతున్న ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి. రమాదేవి

ప్రజాశక్తి-కొండపి

సమాజం అభివృద్ధి చెందాంటే మహిళలు చైత్యవంతం కావాల్సిన అవసరం ఉందని ఐద్వా రాష్ట్ర ప్రదాన కార్యదర్శి డి.రమాదేవి తెలిపారు. ఐద్వా జిల్లా 13వ మహాసభలు కొండపిలోని గుడిపల్లి చందు కళ్యాణమండపంలో మంగళవారం నిర్వహించారు. తొలుత ఐద్వా జెండాను పెరిదేపి గ్రామానికి చెందిన ముప్పరాజు లక్ష్మమ్మ ఆవిష్కరించారు. అనంతరం అమర వీరులు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు అధ్యక్ష వర్గంగా సయ్యద్ షర్మిల, గంగవరపు ఆదిలక్ష్మి, అంగలకుర్తి విశ్రాంత వ్యవహరించారు. ఐద్వా కార్యదర్శి నివేదికను జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రమాదేవి మాట్లాడుతూ స్వాతం త్రోద్యమ కాలంలోనే ఆంధ్రప్రదేశ్‌లో మహిళా సంఘం ఏర్పడినట్లు తెలిపారు. మానికొండ సూర్యావతి, మోటూరు ఉదయం, మల్లు స్వరాజ్యం లాంటి వీరమాతలు ఆ ఉద్యమానికి నాయకత్వం వహించినట్లు తెలిపారు. 1981లో దేశవ్యాప్తంగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా పేరుతో విస్తరించినట్లు తెలిపారు. నేడు దేశంలో కోటి 30 లక్షల మంది సభ్యులతో ఐద్వా అన్ని రాష్ట్రాల్లో మహిళా సమస్యలపై ఉద్యమాలు సాగి స్తుందన్నారు. మహిళా హక్కులతో పాటు సమాజంలో ప్రజలపై పాలకుల మోపుతున్న భారాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు, పోరాటాల్లో ఐద్వా ముందు పీఠిన ఉంటున్నట్లు తెలిపారు. మహిళలు ఎదుర్కొంటున్న కుటుంబ హింస, లింగ వివక్షత, పని ప్రదేశాల్లో రక్షణ లేకపోవడం, సమాన వేతనాలు, సమాన హక్కుల కోసం నిత్యం ఉద్యమాలు సాగిస్తున్నట్లు తెలిపారు. మహిళల అసమానతకు ప్రధాన కారణం సమాజంలోని పితస్వామిక భావజాలంతోపాటు స్త్రీ సమానత్వానికి పాలకులు తగిన శ్రద్ధ చూపక పోవడమేనని ఆమె పేర్కొన్నారు. పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లును ఆదించినప్పుటికీ నేటికీ అమలులోకి రాలేదన్నారు. మహిళల పట్ల పాలకుల నిర్లక్ష్యానికి ఇదొక నిదర్శనమని తెలిపారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భారత రాజ్యాంగం మహిళలకు కల్పిస్తున్న కనీస హక్కులు కూడా చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఎన్నికలలో అనేక హామీలు ఇచ్చినట్లు తెలిపారు.అవి సక్రమంగా అమలు కావడం లేదన్నారు. గత మూడేళ్ల కాలంలో నిర్వహించిన ఉద్యమాలను సమీక్షించి భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలకు మహాసభల్లో కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. ఈ మహా సభలకు జిల్లా నలుమూలల నుంచి 250 మంది మహిళలు హాజరైనట్లు తెలిపారు. అనంతరం మినిట్స్‌ను కన్వీనర్ కె.లక్ష్మిప్రసన్న, జి.భానుమతి, కె.రాజేశ్వరి, బంకా పద్మ కమిటీ వివరించారు. తీర్మానాలను కన్వీనర్ నెరుసుల మాలతి,ఎస్‌కె.నాగూర్, బి.రాజ్యలక్ష్మి, దర్శి శారా చదివి వినిపించారు. అర్హత కమిటీ కన్వీనర్ ఊసా రాజ్యలక్ష్మి, ఎస్‌కె.షమీల, బత్తుల గోవిందమ్మ, కె.ధనలక్ష్మి, స్టీరింగ్ కమిటీ జిల్లాఆఫీస్ బేరర్స్‌తమ విధులు నిర్వహించారు.

విజయమ్మ కుటుంబ సభ్యులను పరార్శిస్తున్న ఎమ్మెల్యే

విజయమ్మ కుటుంసభ్యులకు పరామర్శ

ప్రజాశక్తి-చీమకుర్తి

బైకు ఢీకొన్న ఘటనలో ఇటీవల మతి చెందిన చీమకుర్తి నగర పంచాయతీ పారిశుధ్య కార్మికురాలు పిన్నిక విజయమ్మ కుటుంబ సభ్యులను సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్. విజయ్‌కుమార్ మంగళవారం పరామర్శించారు. వియయమ్మ భర్త ఎన్నిక శ్రీనివాసరావును, పిల్లలను పరామర్శించి, సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విజయమ్మ కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన సౌకర్యాలను కల్పిస్తామని తెలిపారు. మున్సిపాలిటీలో ఉద్యోగం ఇప్పించే విధంగా ప్రయత్నిస్తానని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కె.రాఘవరావు, కందిమళ్ల గంగాధరరావు, టిడిపి అధ్యక్షుడుముప్పూరి చలమయ్య,గొల్లపూడి సుబ్బారావు, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఇస్తర్ల ఏడుకొండలు, టిడిపి నాయకులు యడ్లపల్లి రామబ్రహ్మం, బండ్ల కొండలరావు, బక్క రత్నం, పిన్నిక శ్రీనివాసరావు, శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

డ్వాక్రా మహిళల రుణాల మంజూరునకు

డిజిటల్ అప్రూవల్స్ వేగవంతం : కలెక్టర్

మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

డ్వాక్రా పొదుపు సంఘాలకు రుణాల మంజూరులో ఆలస్యం లేకుండా డిజిటల్ మైక్రో క్రెడిట్ ప్లాన్స్‌ను తక్షణం ఆమోదించాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా బ్యాంకర్లను ఆదేశించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బ్యాంకర్లతో మంగళ వారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్‌డిఎ పీడీ నారాయణ మాట్లాడుతూ గతంలో సభ్యుల సంతకాలతో రుణ ప్రతిపాదనలు సమర్పిస్తుండగా, ఇప్పుడు బయోమెట్రిక్ వేలిముద్రలతో అంగీకారం తెలిపే విధానాన్ని ప్రవేశ పెట్టడంతో కొంత జాప్యం ఏర్పడుతుందన్నారు. ఈ కొత్త వ్యవస్థలో వచ్చే నెలలో ఎడిట్ ఆప్షన్ లభిస్తుందని తెలిపారు. అప్పటివరకు తాత్కాలిక ఆమోదాలు ఇవ్వడం వల్ల అవసరమైన రుణాలపై స్పష్టత వస్తుందని వివరించారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ, బ్యాంకర్లు తక్షణం డిజిటల్ అప్రూవల్స్ ప్రారంభించాలన్నారు. బ్యాంకు మేనేజర్లకు అవగాహన కల్పించేలా గురు, శుక్రవారాల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించారు. మైక్రో క్రెడిట్ ప్లాన్స్ ఆమోదంలో జిల్లా రాష్ట్రంలో ముందుండాలన్నారు. డ్వాక్రా సంఘాల మహిళలు చేస్తున్న పొదుపు డబ్బులలో 75శాతం ఫిక్స్డ్ డిపాజిట్లుగా, మిగతా 25 శాతం అంతర్గత రుణాలకు వినియోగించాలనే నిర్ణయాన్ని పది రోజుల్లో అమలు చేయాలని బ్యాంకర్లను ఆదేశించారు.ఈ సమావేశంలో ఎల్‌డిఎం డి.రమేష్, రీజినల్ మేనేజర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



చట్టానికి లోబడే రుణాల వసూలు

- అరాచకాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు
- బలవంతపు వసూళ్లు చేయకూడదు
- సాయంత్రం 7గంటల్లోపే వసూలు చేసుకోవాలి
- వసూళ్ల కోసం వేధింపులకు పాల్పడవద్దు
- ఫైనాన్స్ సంస్థలు, బాధితులతో ఎస్ఐ, తహశీల్దారు

ప్రజాశక్తి - పంగులూరు

ప్రవేట్ ఫైనాన్స్ సంస్థల ఉద్యోగులు రుణాల వసులకు ఇష్టానుసారంగా ప్రవర్తించటం, ఆడవాళ్ళ పట్ల దురుసుగా వ్యవహరించడం, ఇళ్లకు తాళాలు వేయటం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షిస్తామని రేణింగవరం ఎస్ఐ వినోద్ బాబు, తహశీల్దారు పి సింగారావు ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థల ఉద్యోగులను హెచ్చరించారు. స్థానిక తహశీల్దారు కార్యాలయంలో ప్రవేట్ ఫైనాన్స్ సంస్థల ఉద్యోగుల, వాళ్ల వద్ద రుణాలు పొందిన పేదల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ, తహశీల్దారు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థల ఆగడాలు ఎక్కువయ్యాయని తమ దృష్టికి వచ్చిందన అన్నారు. బైట మంజులూరు, భగవాన్ రాజుపాలెం గ్రామాల్లో ఈ సంస్థల ఆగడాలు ఎక్కువగా ఉన్నాయని చెప్పారు. ఫైనాన్స్ సంస్థలకు చెల్లించాల్సిన కిస్తీలు సకాలంలో చెల్లించలేదని కారణంతో ఇళ్లకు తాళాలు వేయటం, సీల్ వేయటం, ఆడవాళ్లను బయటికి లాగటం, చేతికి ఏది అందితే అది తీసుకువెళ్లటం, ఇస్తానుసారంగా వ్యవహరించడం, రాత్రి సమయాల్లో వచ్చి ఇబ్బంది పెట్టడం వంటి సంఘటనలు జరిగినట్లు తెలిసిందని అన్నారు. రుణాల వసూళ్లు చట్ట ప్రకారమే జరగాలని, చట్టాన్ని అతిక్రమించి వసూళ్లు చేయడానికి వీలులేదని హెచ్చరించారు. ఆడవాళ్ళపై దురుసుగా ప్రవర్తించి, ఇష్టానుసారంగా వ్యవహరిస్తే ఊరుకునేది లేదని, మండలంలోని 21 గ్రామాల్లో ఏ గ్రామంలోనైనా ఫైనాన్స్ సంస్థల నుండి ఎదురవుతున్న ఆగడాలపై ఫిర్యాదులు అందితే కేసులు నమోదు చేస్తామని అన్నారు. కేసులు నమోదు చేస్తే ఆయా సంస్థల్లో పని చేసే ఉద్యోగుల ఉద్యోగాలు పోతాయని హెచ్చరించారు. కిస్తీలు చెల్లించటం ఒకరోజు ఆలస్యమైతే రూ.వెయ్యి పెనాల్టీ వసూలు చేస్తే ఊరుకోమని చెప్పారు. ప్రవేట్ ఫైనాన్స్ సంస్థల ప్రతినిధులను అడిగి ఆయా సంస్థల విధానాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం కార్యదర్శి తలపనేని రామారావు మాట్లాడుతూ గ్రామాల్లో కూలి పనులు చేసుకుంటూ కుటుంబాలు పోషించుకున్న పేదలకు ఆశలు చూపి ఇళ్లు తాకట్టు పెట్టుకుని రూ.లక్షల్లో రుణాలు ఇచ్చారని, ఇప్పుడు పనులు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఈ పరిస్థితుల్లో వారిని రుణాలు చెల్లించాలని ఒత్తిడి తేవడం సరైంది కాదన్నారు. పేదల అవసరాలు ఆసరాగా తీసుకుని ప్రైవేట్ సంస్థలు ప్రతి గ్రామంలో పేదలకు రుణాలు ఇచ్చి వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. భగవాన్ రాజుపాలెంలో ఫోర్ వీల్ ఆటో ద్వారా మినరల్ వాటర్ ప్లాంట్ నడుపుతున్న చింతలచెరువు సామ్రాజ్యం, విజయ్ కుమార్ ఆటోను అర్ధరాత్రి తీసుకెళ్లారని, దాని ద్వారా వారి కుటుంబ జీవనం పూర్తిగా ఇబ్బందుల్లో పడిందని చెప్పారు. పేదలను ఇబ్బందులు పెట్టి, నష్టాలు కలిగిస్తే ఎక్కడి నుంచి తీసుకొస్తారని అన్నారు. గతంలో బైట మంజులూరులో రుణాలు తీసుకున్న ఇద్దరు యువకులు ఆత్మహత్యా ప్రయత్నం చేశారని చెప్పారు. మరో కుటుంబంలో రుణం తీసుకున్న వ్యక్తి గుండెపోటుతో మరణించారని అన్నారు. ఆయినప్పటికీ తమ రుణం చెల్లించాల్సిందేనని పట్టుబట్టి వారి దగ్గర బలవంతంగా డబ్బు వసూలు చేశారని చెప్పారు. ఒక ఇంటిలో మహిళలను బయటకు తీసుకొచ్చి, ఇంటికి తాళం వేసి సీలు వేశారని అన్నారు. రెండు కిస్తీలు కట్టకపోతే ఇళ్ళపై బోర్డులు వేస్తున్నారని, ఇన్ని జరిగిన తర్వాత వాళ్ళకి బయట కూడా అప్పు పుట్టడం లేదని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు గుడిపాటి మల్లారెడ్డి, సరికొండ రామచంద్రరాజు, లక్ష్మణ రాజు, వివిధ ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థలకు చెందిన ఉద్యోగులు, బైట మంజులూరు, భగవాన్ రాజుపాలెం గ్రామాల పేదలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దారు సింగారావు

ప్రమాణ స్వీకారం చేస్తున్న జాగర్లమూడి బుచ్చయ్య

భీమలింగేశ్వరస్వామి ఆలయ పాలకవర్గం ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - పంగులూరు

స్థానిక భీమలింగేశ్వర స్వామి దేవాలయం నూతన కార్యవర్గం మంగళవారం ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్షులు జాగర్లమూడి బుచ్చయ్య, కార్యవర్గ సభ్యులు వడ్డి వెంకట శ్రీరాం ప్రసాద్, కట్టా మల్లేశ్వరి, దేవరకొండ ముత్యాలమ్మ, పి మల్లికాసాయి సుధా, కనకాల సుందరమ్మ, గుడిపాటి వెంకటేశ్వర్లు, కొల్లా పద్మ, టి రవీంద్ర, ఎక్స్ అఫీషియో సభ్యులు, పూజారి కారంచేటి శ్రీనివాసరావుతో అద్దంకి డివిజన్ ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ ఎం వెంకటేశ్వరరావు ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో పంగులూరు గ్రూపు దేవాలయాల ఇఒ యు శ్రీనివాసరావు, రోటరీ అధ్యక్షులు డాక్టర్ బత్తుల వీరనారాయణ, తెలుగుదేశం మండల అధ్యక్షులు రావూరి రమేష్ బాబు, పంగులూరు పిఎసిఎస్ అధ్యక్షులు చిలుకూరి కోటయ్య, నాయకులు కుక్కపల్లి ఏడుకొండలు, చింతల సహదేవుడు, కర్రీ వెంకట సుబ్బారావు, మేడ సుబ్బారావు పాల్గొన్నారు.

డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - రేపల్లె

డిగ్రీ ఆన్లైన్ ప్రవేశాలకు ఈ నెల 20 నుంచి రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభించనున్నట్లు ఎబిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టిసి రవిచంద్రకుమార్ తెలిపారు. సైన్స్ విభాగంలో బిఎస్సీ (కంప్యూటర్ సైన్స్), బిఎస్సీ (కెమిస్ట్రీ), బిఎస్సీ (ఫిజిక్స్), బిఎస్సీ (జువాలజీ) కోర్సులు, ఆర్ట్స్ విభాగంలో బిఎ (హిస్టరి), బిఎ (ఎకనామిక్స్), బికాం (జనరల్), బికాం (కంప్యూటర్ అప్లికేషన్స్) కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇటివలే ఏర్పాటు చేసిన అధునాతన కంప్యూటర్ లాబ్ ప్రత్యేక ఆకర్షణని తెలిపారు. కళాశాల్లో ఎన్సిసి, ఎన్ఎస్ఎస్, యూత్ రెడ్ క్రాస్ వింగ్, అనుబంధ విభాగాలు విద్యార్థులకు తగిన సేవలు అందుబాటులో వున్నాయని తెలిపారు. కళాశాల్లో రాష్ట్ర ప్రభుత్వంచే గుర్తింపు పొందిన 'ఎపి నైపుణ్య అభివృద్ధి సంస్థ' వుండటం కళాశాలకు గర్వకారణమని తెలిపారు. ఈ సంస్థ ద్వారా విద్యార్థులకు ఉచితంగా కంప్యూటర్ స్కిల్స్, ఎనలిటికల్ స్కిల్స్, ఆంగ్ల భాషలో నైపుణ్య కోర్సులు అందిస్తున్నారని తెలిపారు. అధ్యాపకుల నైపుణ్యతకు, ల్యాబ్ నిర్వహణకు ప్రత్యేక గుర్తింపుగా న్యాక్ 'ఎ' గ్రేడ్ ఇచ్చారని తెలిపారు. ఈ గుర్తింపుకు అనుగుణంగా గతేడాది నుంచి కళాశాల 'స్వయం ప్రతిపత్తి' పొందటం గర్వకారణమని తెలిపారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు 20 నుంచి జరగబోయే ఆన్లైన్ ఆడ్మిషన్ ప్రక్రియలో పేర్లు నమోదు చేసుకుని, ఆడ్మిషన్ పొందాలని కోరారు.

వికలాంగులు దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి - చెరుకుపల్లి

వికలాంగుల పెన్షన్లు పొందుతూ ఇటీవల జరిగిన మెడికల్ వెరిఫికేషన్‌లో అనర్హత జాబితాలో పేర్లున్న అర్హులైన వాళ్లు ఎంపిడిఒ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఎంపిడిఒ షేక్ మహబూబ్ సుభాని తెలిపారు. అప్పీలు చేసుకున్న వారికి మరలా షెడ్యూలు ఇచ్చి రీ వెరిఫికేషన్ నిర్వహిస్తారని తెలిపారు. అర్హులై ఉండి అనర్హత జాబితాలో పేరు ఉన్న లబ్ధిదారులు రీ వెరిఫికేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

రౌడీషీటర్ల కదలికలపై నిఘా

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

రౌడీ షీటర్ల కదిలికలపై పోలీసులు నిఘా పెట్టారు. అందులో భాగంగా మండల పరిధిలోని తిమ్మసముద్రం గ్రామంలో ఎస్ఐ షేక్ రజియా సుల్తానా మంగళవారం రౌడీ షీటర్ల గృహాల వద్ద తనిఖీలు నిర్వహించారు. వినాయక చవితి సందర్భంగా నిర్వహించే ఉత్సవాల్లో అవాంచనీయ ఘటనలకు పాల్పడినా, మాదక ద్రవ్యాలు నిల్వచేసిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మొక్కజొన్నలో ఇనుపధాతు లోపం

మాట్లాడుతున్న వనరుల కేంద్రం ఎఒ సరళ

ప్రజాశక్తి - అద్దంకి

మొక్కజొన్నలో ఇనుపధాతు లోపాన్ని నివారించుకోవాలని జిల్లా వనరుల కేంద్రం ఎఒ సరళ సూచించారు. మండలంలోని వెంపరాల, చక్రాయపాలెం గ్రామాల్లో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆమె రైతులతో మాట్లాడారు. మొక్కజొన్నలో ఇటీవల కురిసిన వర్షాలకు ఇనుపధాతు లోపం గుర్తించినట్లు తెలిపారు. ఎఒ కొర్రపాటి వెంకటకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ పంట నమోదు చేసుకోవాలని సూచించారు. ఉద్యాన అధికారిణి ఎస్ దీప్తి మాట్లాడుతూ ఎస్సి రైతులు కూరగాయల సాగుకు రాయితీ ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో విఎఎ ప్రసన్న, శివాని పాల్గొన్నారు.

రేపల్లె : అన్నదాత సుఖీభవ అర్హత ఉండి డబ్బులు అందని రైతులు ఈనెల 25లోపు గ్రీవెన్స్‌లో నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించదని ఎఒ మహేష్ తెలిపారు. మండలంలోని పిరాట్లంక గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. పంచాయతీ సెక్రెటరీ చావలి సువర్ణ బాబు, విఆర్ఒ సురేష్ పాల్గొన్నారు.

కొల్లూరు : ఎఒ వి నరేంద్రబాబు ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం మండల అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ రైతులకు ప్రభుత్వ పథకాలు వివరించారు. ఎఒ మాట్లాడుతూ రైతులు ఈ పంట నమోదు చేసుకోవాలని సూచించారు. హార్టికల్చర్ అధికారి కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ హార్టికల్చర్ ఈ పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎఇఒ బిఎన్ వంశీ, విఎఎలు, రైతులు పాల్గొన్నారు.

అమర్తలూరు : మండలంలోని తురుమెళ్ల, ఇంటూరు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ ఎం హేమంత్ భారత్ కుమార్ మాట్లాడారు. మండలంలో 17 వేల ఎకరాల్లో వరి సాగు చేసినట్లు తెలిపారు. 20 నుండి 40 రోజుల వయసు కలిగి ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఎఇఒ బి మణికంఠ, విఎఎ బి నరేంద్ర, కె తిరుపతిరావు, ప్రియాంక, ప్రవల్లిక, జయశ్రీ పాల్గొన్నారు.

పర్చూరు : మండలంలోని ప్రత్తి సాగుచేసిన రైతాంగానికి వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు సూచనలు చేశారు. ప్రత్తి పంటను మంగళవారం పరిశీలించారు. అల్పపీడన ప్రభావంతో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు ప్రత్తి సాగు చేసిన పొలాలు నీట మునిగి ఉంటే వెంటనే వర్షపు నీటిని బయటకు పంపించాలని సూచించారు. ఎక్కువ నీరు నిలిచిన పొలంలో మొక్కలు చనిపోతున్నట్లు గమనిస్తే కాపర్ ఆక్సిక్లోరైడ్ 3 గ్రాములు ఒక లీటర్ చొప్పున కలిపి మొక్కల మొదలు తడిచేలాగా పిచికారి చేసుకోవాలని సూచించారు. శాస్త్రవేత్తలు మృదుల, కామాక్షి, ఉష, ఎడిఎ ప్రవీణ, ఎఒ భాస్కరరావు, నాగరాజు పాల్గొన్నారు.

చెరుకుపల్లి : జీవామృత ఎరువుల వినియోగం ద్వారా నాణ్యమైన దిగుబడులు వస్తాయని రేపల్లె ఎడిఎ ఎ లక్ష్మి రైతులకు సూచించారు. మండలంలోని కావూరు, ఆరుంబాక రైతు సేవ కేంద్రాల్లో రైతులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం కనగాల రైతు సేవ కేంద్రంలో రైతులకు యూరియా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎఒ ఎండి ఫరూక్, ఎఇఒ పాల్గొన్నారు.

బాపట్ల : అధిక వర్షాలకు పంటలు నీట మునిగి దెబ్బతిన్న రైతులకు సబ్సిడీపై వరి విత్తనాలు సరఫరా చేయనున్నట్లు ఎడిఎ ధనరాజు తెలిపారు. మండలంలోని నరసాయపాలెంలో ముంపునకు గురైన వరి పొలాలు మంగళవారం పరిశీలించారు. ముంపునకు గురైన పొలాల్లో ఎకరాకు 20 కిలోల యూరియా, 10 కిలోల మ్యూరేటా పోటాష్ బుస్టర్ డోస్‌గా వేసుకోవాల సూచించారు. ప్రతి రైతు ఈ-క్రాప్ నమోదు చేయించుకోవాలని అన్నారు. అనంతరం జమ్ములపాలెంలో పొలం పిలుస్తుంది నిర్వహించారు. కారక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు మురళీధర్ నాయక్, మధువాణి, వాసుదేవరావు, డిఆర్‌సి ఎడిఎ రామాదేవి పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న ఎడిఎ ధనరాజు

అభ్యంతరాలు తెలుపుకోవాలి

ప్రజాశక్తి - నాగులుప్పలపాడు

సదరం పున్ణపరిశీలన ప్రక్రియలో కొందరికి వైకల్యం తక్కువగా ఉందని వైద్యాధికారులు నిర్ధారించారని, అలాంటి వారు ఏమైన అభ్యంతారాలు ఉంటే రాత పుర్వకంగా తెలియజేయాలని ఎంపిడిఒ తేళ్ళ రవికుమార్ తెలిపారు. వైకల్యం తక్కువగా ఉన్న వారి వివరాలను సచివాలయం సిబ్బంది నోటీసు ద్వారా తెలియచేస్తారన్నారు. నోటీసు పొందిన లబ్ధిదారులకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే సంబంధిత ఆధారాలు, ధ్రువీకరణ పత్రాలతో మండల పరిషత్ అభివద్ధి అధికారికి రాతపూర్వకంగా అప్పీల్ చేసుకోవాలన్నారు. ఆ వివరాలను పించను ఫోర్టులో అప్ లోడ్ చేస్తామన్నారు అనంతరం షెడ్యూల్ ప్రకారం వైద్యశాలకు వెళ్ళాలని చెబుతూ మరో నోటీసు జారీ చేస్తారని తెలిపారు. ఏ వైద్యశాలకు వెళ్లాలి, ఎప్పుడు వెళ్లాలనే వివరాలు నోటీసులో తెలియచేస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన వికలాంగులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ తెలిపారు.

మాట్లాడుతున్న కారంచేడు ఎఒ ఎం నాగరాజు

నల్లబర్లీ పొగాకు సాగు చేయొద్దు

ప్రజాశక్తి - కారంచేడు

నల్ల బార్లీ పొగాకును రైతులు ఈ సంవత్సరం సాగు చేయవద్దని ఎఒ ఎం నాగరాజు తెలిపారు. మండలంలోని జరుబులవారిపాలెంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన రైతులతో మాట్లాడారు. నల్లబార్లీ పొగాకు సాగు నిషేదిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు. అతిక్రమించి సాగు చేస్తే పంటను దున్నేయడంతోపాటు కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

ఇంకొల్లు : పొగాకు పంటకు బదులు ప్రత్యామ్నాయ పంటలు వెయ్యాలని వ్యవసాయాధికారి రైతులకు సూచించారు. కొనికి గ్రామంలో ఆత్మ ఆధ్వర్యంలో రైతులకి శిక్షణ నిర్వహించరు. ఎఒ ఎన్ మేరమ్మ అధ్యక్షతన మంగళవారం జరిగిన శిక్షణలో పర్చూరు ఎడిఎ జిబిపి ప్రవీణ మాట్లాడారు. బాపట్ల ఉప్పునీటి పరిశోధన కేంద్రం ప్రిన్సిపల్ సైంటిస్ట్ ఎ మృదుల, వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త ఎం కామాక్షి, ఏరువాక శాస్త్రవేత్త ఎం ఉష మాట్లాడారు. కార్యక్రమంలో కొనికి విఎఎ జె జమీమా, ఆత్మ ఎటిఎం హారిక, ఎఇఒ రాధా పాల్గొన్నారు.

పాఠశాలకు క్రీడా సామగ్రి బహూకరణ

ప్రజాశక్తి - అద్దంకి

పుట్టంరాజు దంపతుల సౌజన్యంతో రూ.8వేల విలువైన క్రీడా సామగ్రి పాఠశాలకు మంగళవారం అందజేశారు. పుట్టంరాజు బుల్లెయ్య, రామలక్ష్మమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పుట్టంరాజు తాండవకృష్ణ జన్మదినం సందర్భంగా క్రీడా సామగ్రిని తిమ్మాయపాలెం జెడిపి ఉన్నత పాఠశాలకు బహూకరించారు. పాఠశాల హెచ్ఎం పి గంగాధర్ అధ్యక్షతన జరిగిన సభలో ట్రస్టు ప్రతినిధులు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, శైలజ దంపతులు క్రీడా సామగ్రిని పిడి మధుకు అందజేశారు. హెచ్ఎం పి గంగాధర్ మాట్లాడుతూ విద్యార్థుల సమగ్రాభి వృద్ధిలో క్రీడలు అంతర్భాగం అన్నారు. కార్యక్రమంలో ఎంఇఒ కెవి శ్రీనివాసరావు, వి సుధాకరరావు, జె ప్రతాప్, పిడి మధు, ధనలక్ష్మి పాల్గొన్నారు.

పారిశుధ్య మెరుగుదలకు చర్యలు

ప్రజాశక్తి – కొండపి

గ్రామాల్లో పారిశుధ్య మెరుగుదలకు పంచాయతీ కార్యదర్శులు తగు చర్యలు తీసుకోవాలని డిపిఒ వెంకటనాయుడు తెలిపారు. మండల పరిధిలోని వెన్నూరు, ముప్పవరం పంచాయతీల్లో ఆయన మంగళవారం పర్యటించారు. గ్రామాల్లోని చెత్తను ఎప్పటికి కప్పుడు సేకరించి వర్మీ కంపోస్ట్ గా తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ అంజలీ దేవి, ముప్పవరం పంచాయతీ కార్యదర్శి రత్న ప్రభ ,వెన్నూరు పంచాయతీ కార్యదర్శి కృష్ణ ,కొండపి పంచాయతీ కార్యదర్శి రామ్మోహన్ , పంచాయతీ క్లాప్ మిత్రలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాపట్ల : గ్రామాల్లో వర్షం నీరు నిలబడితే యుద్ధ ప్రాతిపదికన తొలగించాలని డిప్యూటీ ఎంపిడిఒ జి రామకృష్ణ ఆయా గ్రామాల కార్యదర్శులను ఆదేశించారు. మండలంలోని తూర్పు బాపట్ల పంచాయతీలోని నందిరాజుతోటలో జెసిబి ద్వారా కచ్చా డ్రెయిన్లో పూడిక తీయించే పనులు ఆయన పర్యవేక్షించారు. వర్షాలకు ప్రజల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కాలువల పూడికతీత పనుల్లో ఆయన తోపాటు పంచాయతీ కార్యదర్శి పల్నాటి శ్రీరాములు పాల్గొన్నారు.

పొగాకు తీసుకురావొద్దు

ప్రజాశక్తి - ఇంకొల్లు

పొగాకు కొనుగోలు బుధ, గురు వారాల్లో షెడ్యూల్ ఉన్న రైతులు వెల్లంపల్లి కొనుగోలు కేంద్రానికి పొగాకు తీసుకు పోవద్దని విఎఎలు తెలిపారు. వెల్లంపల్లిలో పొగాకు కొనుగోలుకు సంబంధించి గోడౌనులు నిండినందున కొనుగోలు సమస్య ఏర్పడిందని తెలిపారు. 20, 21తేదీల పొగాకు షెడ్యూలున్న రైతులు తీసుకుపోవద్దని తెలిపారు. మళ్లీ పొగాకు కొనుగోలు తేదిని గొడౌన్లు చూసి తెలియజేయనున్నట్లు తెలిపారు.

నేటి నుండి ఉపాధి గ్రామసభలు

ప్రజాశక్తి - చెరుకుపల్లి

ఉపాధి హామీ పథకం గ్రామ సభలు నేటి నుండి నిర్వహిస్తున్నట్లు ఎస్ఆర్పిలు, డిఆర్పి సభ్యులు తెలిపారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ షేక్ మహబూబ్ సుభానికి వివరాలు అందజేశారు. ఉపాధి హామీ కార్మికులకు ఉపాధి హామీ పథకం హక్కులు, రాజీలేని అంశాలు, ఎపిక చేసిన పనులు, సామాజిక తనిఖీ గ్రామసభ, అవగాహన ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 20, 21 తేదీల్లో గూడవల్లి, 22, 23 తేదీల్లో గుల్లపల్లి, 25, 26 తేదీల్లో కనగాల, 28, 29 తేదీల్లో కుంచాలవారిపాలెం, 30, 1 తేదీల్లో తుమ్మలపాలెం, 2, 3 తేదీల్లో చెరుకుపల్లిలో గ్రామ సభ, అవగాహన ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎస్ఆర్పిలు ఎ విజయ భాస్కర్, వి కనకరావు, డిఆర్పిలు, ఏపిఒ ఎ మాలతి పాల్గొన్నారు.

నేటితో దరఖాస్తు గడువు ముగింపు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్యా బోధనకు ఈనెల 20లోగా దరఖాస్తు తీసుకోవాలని ఎంఇఒ నీలం దేవరాజ్ తెలిపారు. గతంలో కేటాయించిన నోటిఫికేషన్కు దరఖాస్తులు స్వీకరణ పూర్తి జరిగి సీట్లు భర్తీకానందున మరోసారి ప్రభుత్వం దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించిందన్నారు. ఈనెల 12 నుండి 20లోపు అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఆన్లైన్లో అప్లై చేసుకోవాల్సిందని తెలిపారు. 21న అర్హత కలిగిన వారిని నిర్ధారిస్తామని తెలిపారు. 25న ఎంపికైన విద్యార్థులకు సీట్లు కేటాయిస్తామని, 31న అడ్మిషన్లు జరుగుతాయని తెలిపారు.

సూర్యఘర్‌కు బ్యాంక్ రుణాల జాప్యం

ప్రజాశక్తి - చీరాల

సూర్యఘర్ పథకంలో బ్యాంకుల రుణాలు ఆలస్యం అవుతున్నాయని విద్యుత్ సిఎండి పుల్లారెడ్డి తెలిపారు. స్థానిక బాపనమ్మ కళ్యాణ మండపంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యుత్ సరఫరా వ్యవస్థపై విస్తృతంగా సమీక్షించారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించడం తమ ప్రధాన లక్ష్యం అన్నారు. ఎక్కడా లో వోల్టేజ్ సమస్య తలెత్తకుండా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. బాపట్ల సర్కిల్ పరిధిలో కొత్తగా మూడు సబ్‌స్టేషన్ల నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు. అవి పూర్తికాగానే విద్యుత్ సరఫరా మరింత స్థిరంగా ఉంటుందని చెప్పారు. గత మూడు నెలల్లోనే జిల్లాలో 1500 వ్యవసాయ కనెక్షన్లు ఇచ్చామని తెలిపారు. మిగిలిన పనులు 100శాతం పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం రూ.204 కోట్ల బకాయిలు ఉన్నాయని అన్నారు. సూర్యఘర్ పథకంలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ఉచిత సౌకర్యాలు వచ్చే నెల నుంచే అందించేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు.

మాట్లాడుతున్న విద్యుత్ సిఎండి పుల్లారెడ్డి

మట్టి తవ్వకాలపై అధికారుల విచారణ

ప్రజాశక్తి - నగరం

మండలంలోని చినమట్లపూడి, పెదమట్లపూడి, చెరుకుపల్లి మండలం బలుసులపాలెం, రాంబొట్లవారి పాలెం గ్రామాల్లో అనుమతులు లేకుండా పచ్చని పంట పొలాల్లో మట్టి అక్రమంగా త్రవ్వి వ్యాపారం చేస్తున్న విషయంపైన జైభీమ్ రావ్ భారత్ పార్టీ ప్రతినిధి దోవా రమేష్ రాంజీ, పర్రె కోటయ్యలు పిర్యాదు మేరకు మైనింగ్అధికారులకు విచారణ జరిపి నివేదికను ఇవ్వాలన్న కలెక్టర్ ఆదేశాలతో పెదమట్లపూడి ప్రాంతంలో మట్టి తవ్వకాలపై మైనింగ్ అధికారులు మట్టి తవ్విన పొలాలు కొలతలు వేశారు. చిన్నమట్లపూడి డ్రైనేజీ కాలవలో మట్టిని తవ్వి విషయంపై డ్రైనేజీ అధికారుల సమక్షంలో మరొక రోజు విచారణ జరుపుతామని తెలిపారు. బలుసులపాలెం, రాంబొట్లవారిపాలెం గ్రామాల్లో విచారణ జరిపించాలని నాయకులు కోరారు.

మట్టి తవ్వకాల ప్రాంతం పరిశీలిస్తున్న అధికారులు

తొలగించిన పెన్షన్ ఇవ్వండి సారూ...

ప్రజాశక్తి - నగరం

మండలంలోని పెదమట్లపూడి గ్రామానికి చెందిన లుక్కా నాగరాజుకు గతంలో 90 శాతం అంగవైకల్యం ఉన్నట్లు సర్టిఫికెట్ నిర్ధారించారు. 2011 నుండి పెన్షన్ తీసుకుంటున్నాడు. ఇటీవల అంగవైకల్యంతో పెన్షన్లు పొందుతున్న వారి రీ వెరిఫికేషన్ నిమిత్తం మరో సారి నిర్ధారించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. రీ వెరిఫికేషన్ చేయించుకున్న తనకు పెన్షన్ వస్తుందని ఆశతో ఉన్నాడు. అయితే సరిపడినంత వైకల్యం లేదని సచివాలయంలో చూపడంతో ఆందోళనకు గురయ్యాడు. లబోదిబోమంటూ ఏడవసాగాడు. ఏ పని చేయని తను పెన్షన్ మీదే జీవిస్తున్నాడు. నిజమైన అంగవైకల్యం కలిగిన అతనికి పెన్షన్ రద్దు కావడం పట్ల గ్రామస్తులు ఆగ్రహ వ్యక్తం చేస్తున్నారు. వైద్యుల తీరును విమర్శిస్తున్నారు. రీ వెరిఫికేషన్ చేసిన వైద్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయాన్ని మంత్రి అనగాని సత్య ప్రసాద్ దృష్టికి తీసుకెళ్తామని గ్రామస్తులు తెలిపారు.

వైకల్యంతో నాగరాజు

స్పోర్ట్స్ టీ షర్టులు పంపిణీ

ప్రజాశక్తి - వేటపాలెం

స్పోర్ట్స్ ద్వారా మంచి ఉపాధి పొందవచ్చని కెనరా బ్యాంక్ మేనేజర్ ఎం పరమేశ్వరయ్య అన్నారు. మండలంలోని చల్లారెడ్డిపాలెం, కొత్తపాలెం గ్రామాల్లో ప్రిపేర్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో యువతీ, యువకులకు టీ షర్టులు ఉచితంగా పంపిణీ చేశారు. సంస్థ సీనియర్ ఉద్యోగి ఎన్‌వి రమణారెడ్డి, ఎం వెంకటేశ్వర్లు, కో ఆర్డినేటర్, నర్సులు హెప్సీబా, స్వాతి, మంజుల, రాజకుమారి, నాగజ్యోతి, మేర్సీ, శ్రీలేఖ, మయూరి, ప్రసన్న కుమార్, పావని పాల్గొన్నారు.

విగ్రహాలకు అనుమతి తప్పనిసరి

ప్రజాశక్తి - అద్దంకి

వినాయకుడి విగ్రహాలు ఏర్పాటు చేసుకు అనుమతులు పొందాలని సిఐ సుబ్బరాజు తెలిపారు. మైక్, ఎలక్ట్రిసిటీ అనుమతులు తీసుకోవాలని చెప్పారు. విగ్రహ కమిటీ సభ్యుల పూర్తి సమాచారం పోలీసులకు ఇవ్వాలని కోరారు.

వైద్యశాలలో గుర్తుతెలియని మహిళ

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

రోడ్డుపై అనాధగా పడి ఉన్న వృద్ధ మహిళను 108 సిబ్బంది గుర్తించి స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. తన పేరు, ఊరు వివరాలు చెప్పలేక ఆమె కన్నీటి పర్యంతం అయ్యారు. ఆమె ఆచూకీ తెలిసినవారు సంప్రదించాలని సిబ్బంది కోరారు.

విస్తృతంగా పారిశుధ్య పనులు

ప్రజాశక్తి - పంగులూరు

మండల కేంద్రమైన పంగులూరులో పారిశుధ్య పనులు ముమ్మరంగా చేయిస్తున్నట్లు పంచాయతీ సర్పంచ్ గుడిపూడి నాగేంద్రం రామారావు తెలిపారు. ఇటీవల జిల్లాలో డెంగ్యూ వ్యాధి ప్రబలటం, గ్రామాల్లో ప్రజలు ఆందోళనకు గురవుతుండటంతో పారిశుద్ధ్య పనులు చేపట్టినట్లు తెలిపారు. ఇతర గ్రామాల నుండి పారిశుధ్య పనులు చేసే కూలీలను తీసుకువచ్చి సైడ్ కాలవల్లో మురుగు తీస్తున్నామని తెలిపారు. వర్షపు నీరు వెళ్లిపోవటానికి వీలు కల్పిస్తున్నామని చెప్పారు. వర్షపు నీరు ఎక్కడ నిలవకుండా ఉండేందుకు సైడ్ కాలవలు క్లీన్ చేస్తున్నట్లు చెప్పారు. వీధుల వెంట చిల్ల చెట్లు, ఇతర వ్యర్థాలు తొలగిస్తున్నామని తెలిపారు.

సంతమాగులూరు : మండలంలోని పరిటాల వారిపాలెంలో డెంగ్యూ సోకినట్లు గుర్తించామని పిహెచ్‌సి డాక్టర్ నిర్మల్ కుమార్ తెలిపారు. ఈనెల 16న చేసిన రాపిడ్ టెస్ట్ ఫలితాల్లో పొట్ల వీరయోగి అనే వ్యక్తికి పాజిటివ్ ఉన్నట్లుగా గుర్తించామని అన్నారు. ప్రస్తుతం అతనికి 1.13లక్షల ప్లేట్ లెట్స్‌తో ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు తెలిపారు. గ్రామంలో వెంటనే ఫీవర్ సర్వే చేయగా మరో ముగ్గురికి జ్వరాలు ఉన్నట్లు తెలిపారు. దీంతో గ్రామంలో పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో ప్రతి వీధిలో పాగింగ్ చేశారు. ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేస్తామని ఎంపిడిఒ జ్యోతిర్మయి తెలిపారు.

ఒప్పంద పత్రాలు చూపుతున్న నిడమానూరి సూర్యకళ్యాణ్

ఓక్లాండ్ యూనివర్శిటీతో క్విస్ ఒప్పందం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో, గ్లోబల్ స్థాయిలో అధునాతన విద్యను అందించే విధంగా క్విస్ ఇంజినీరింగ్ కళాశాల మరో మైలు రాయిని చేరుకుంది. అమెరికా మిచిగాన్‌లోని ప్రముఖ ఓక్లాండ్ విశ్వవిద్యాలయం, క్విస్ విద్యా సంస్థల మధ్య అవగాహన ఒప్పందం (ఎంఒయు) జరిగినట్లు యాజమాన్యం తెలియజేసింది. ఈ మేరకు క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కళ్యాణ్ చక్రవర్తి, ఓక్లాండ్ విశ్వవిద్యాలయంలోని డెసిషన్ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్సెస్ విభాగం ఛైర్ ప్రొఫెసర్ డాక్టర్ విజయన్ సుగుమారన్ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. క్విస్ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు ఓక్లాండ్‌లో జరిగే ఆర్టికల్ ప్రోగ్రామ్‌లో, బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ ప్రోగ్రామ్‌లో పాల్గొనేందుకు ఉపయోగపడుతుందన్నారు. ఏటా దాదాపు 20 మంది గ్రాడ్యుయేట్ విద్యార్థులు ఈ ప్రోగ్రామ్‌లో పాల్గొనవచ్చన్నారు. ఇలాంటి ఒప్పందాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి గాయత్రి తెలిపారు. ప్రిన్సిపల్ డాక్టర్ వైవి హనుమంతరావు, కళాశాల గవర్నింగ్ కౌన్సిల్ మెంబర్ ప్రొఫెసర్ జాఫర్ పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న ఔట్‌సోర్సింగ్ సిబ్బంది

జీతాలు చెల్లించాలని ఆందోళన

ప్రజాశక్తి - రేపల్లె

సోషల్ వెల్ఫేర్ హాస్టల్లో ఔట్ సోర్సింగ్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు జీతాలు చెల్లించాలని మంగళవారం ఆందోళన నిర్వహించారు. హాస్టల్ కుక్, కమాటి, వాచ్ మెన్ల జీతాలు వేయమని కార్యాలయంలో సంప్రదిస్తే ఒకరిపై ఒకరు చెప్పుకుంటున్నారని ఔట్‌సోర్సింగ్ సిబ్బంది చెప్పారు. తమ జీతాలు మాత్రం బిల్లులు చేయడం లేదన్నారు. తమకు వచ్చే అరకొర జీతాలు ఆపి తమపై కక్ష సాధింపులు తగదని ఆవేదన వ్యక్తం చేశారు. జీతాలు వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్‌ను కోరారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు బసవ శంకరరావు, రవీంద్ర, సుబ్బారావు, శ్రీనివాసరావు, స్వాతి, సీతారావమ్మ, భార్గవ్, అరుణ, జ్యోతి, దీప, సునీత పాల్గొన్నారు.

నేడు సిఐటియు జిల్లా ప్రథమ మహాసభ

ప్రజాశక్తి - చీరాల

ఎపి మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో జిల్లా మహాసభ స్థానిక బాపనమ్మ కళ్యాణ మండపంలో బుధవారం నిర్వహిస్తున్నట్లు సిఐటియు నాయకులు ఎన్ బాబూరావు తెలిపారు. మునిసిపల్ కార్మికులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, వేతన బకాయిల చెల్లింపులు, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు, రిటైర్మెంట్ ప్రయోజనాలు, శాశ్వత నియామకాల అంశాలపై చర్చించనున్నట్లు తెలిపారు.

చిన్నరేవు చప్టాపై రాకపోకలు బంద్

ప్రజాశక్తి - కొల్లూరు

కృష్ణ నదికి వరద ప్రవాహం పెరగడంతో మండలంలోని దోనేపూడి గ్రామం దగ్గర చిన్న రేవు చప్టాపై రాకపోకలు నిలిపేస్తున్నట్లు తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఎస్ఐ అమరవర్ధన్ తెలిపారు. వరద నీటి ఉరవడి ఎక్కువగా ఉందని తెలిపారు. ఆటూగా వెళ్లే వాహనాలు పూర్తిగా నిలిపేస్తున్నట్లు తెలిపారు. కృష్ణా నది ఉధృతి ఎక్కువగా ఉన్నందున ఎవ్వరూ వెళ్లవద్దని సూచించారు. ప్రమాదాలకు గురి కావద్దని సూచించారు.

ప్రజాశక్తి కి వార్షికోత్సవ శుభాకాంక్షలు..
45 ప్రజాశక్తి
శారద ఐటీఐ కాలేజ్
ది గాడ్స్ ప్రేయర్ టెంపుల్ చర్చి(డగ్లస్ చర్చి), వెనుక వైపు,
ముండ్లపాడు రోడ్డు, గిద్దలూరు - 523357.
అక్షరం.. అక్షరం.. అభ్యుదయంతో, ప్రతి అక్షరం ప్రజల పక్షమై వాస్తవాలను విశ్లేషిస్తూ..
ప్రజా కోణంలో కధనాలను వెలువరిస్తూ.. ప్రజల పత్రిక గా ప్రజాశక్తి 45వార్షికోత్సవం జరుపుకుంటున్న
శుభ సందర్భంగా పాత్రికేయ మిత్రులకు, పాఠక లోకానికి శుభాకాంక్షలు.
మా కాలేజి నందు ఆఫర్ చేస్తున్న కోర్సులు
కోర్సులు | అర్హత | కాలవ్యవధి
1 .ఎలక్ట్రీషియన్ | 10 పాస్ | 2సం.లు
2 .ఫిట్టర్ | 10 పాస్ | 2సం.లు
3.డ్రాఫ్ట్‌మెన్ సివిల్ | 10 పాస్ | 2సం.లు
ప్రత్యేకతలు :
ఫీజు రియంబర్స్ మెంట్ కూడా కాలేజీ నందు చదివే విద్యార్థులకు వర్తించును.
ఐటీఐ కోర్సు అభ్యసించిన బాలికలు కూడా ఉద్యోగాలకు అర్హులు.
వై.ఎల్. రామ్ ప్రసాద్ (నాని)
సెక్రటరీ మరియు కరస్పాండెంట్

45 ప్రజాశక్తి
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదముతో
ముందుకు సాగుతున్న
ప్రజాశక్తి దినపత్రిక జర్నలిస్టు మిత్రులకు,
సిబ్బందికి ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు...
DR R HANUMAN SAHEB
Mandal Animal Husbandry Officer
Veligandla, Prakasam (Dt)

45 ప్రజాశక్తి
ప్రజాశక్తికి 45 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
సమాజ శ్రేయస్సు కోసం...
సమకాలీన సమస్యల పరిష్కారం కోసం...
అక్షర సమరం సాగిస్తున్న.. ప్రజల పత్రిక ప్రజాశక్తి దినపత్రిక..
ప్రగతి ప్రధాన సాగాలి.. ప్రజలకు బాసట కావాలి..
పత్రికలో పనిచేస్తున్న జర్నలిస్టు సోదరులకు.
మరియు ప్రజాశక్తి దినపత్రిక కు.
45 వ వార్షికోత్సవ శుభాకాంక్షలతో.....
ప్రజాశక్తి అభిమాని (కె.ఎస్.కె.)
గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

45 ప్రజాశక్తి
ప్రజాశక్తి వార్షికోత్సవ శుభాకాంక్షలతో...
నిరంతరం ప్రజా సమస్యలను ప్రతిబింబిస్తూ, కార్మిక కర్షక
అభ్యున్నతికిపాటుపడుతూ, ప్రజా సంక్షేమానికి కట్టుబడి పని చేస్తున్న
ప్రజాశక్తి దినపత్రిక 45వ వార్షికోత్సవం
సందర్భంగా ప్రకాశం జిల్లా ప్రజలకు
ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు.
షరీఫ్, VRO, కలుజువ్వలపాడు.
ఖాశిం వలి. VRO, గానుగపెంట.
దూదేకుల మస్తానయ్య VRO, తాడివారి పల్లి.
బి. మల్లిఖార్జున. VRO, నాగేండ్ల ముడుపు.
షేక్. మస్తాన్ వలి. VRO, సీతానాగులవరం.
కాశి విశ్వేశ్వర రెడ్డి. VRO, తుమ్మల చెరువు.
కంచర్ల. శివ కాశి. VRO, చెన్నారెడ్డి పల్లి.
తర్లుపాడు మండలం, ప్రకాశం జిల్లా

45 ప్రజాశక్తి
ప్రజాశక్తి కి వార్షికోత్సవ శుభాకాంక్షలు..
నిరంతరం ప్రజా సమస్యలను ప్రతిబింబిస్తూ,
కార్మిక కర్షక అభ్యున్నతికి పాటుపడుతూ,
ప్రజా సంక్షేమానికి కట్టుబడి పని చేస్తున్న
ప్రజాశక్తి దినపత్రిక 45వ వార్షికోత్సవం
సందర్భంగా బాపట్ల జిల్లా ప్రజలకు
ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు.
శ్రీమతి భుక్యా సుమితాభాయి, సర్పంచ్
రాజా నాయక్, మార్టూరు
తన్నీరు శ్రీనివాసరావు
పంచాయితీ కార్యదర్శి గ్రేడ్ -1
మార్టూరు - బాపట్ల జిల్లా

45 ప్రజాశక్తి
ప్రజాశక్తి వార్షికోత్సవ శుభాకాంక్షలు
దినదినాభివృద్ధి చెందుతూ...
నేటి పత్రికల్లో మేటిగా రాణిస్తూ...
45వ వార్షికోత్సవ వేడుకలు
జరుపుకుంటున్న
'ప్రజాశక్తి' తెలుగు దినపత్రికకు
శుభాకాంక్షలు...
డి.వి.ఎస్.నారాయణరావు
కమిషనర్, మార్కాపురం మున్సిపాలిటీ
షేక్ సోహెల్ అహ్మద్,
రెవెన్యూ ఆఫీసర్
మార్కాపురం మున్సిపాలిటీ.
పల్లెపోగు వెంకటయ్య,
రెవెన్యూ ఇన్‌స్పెక్టర్
మార్కాపురం మున్సిపాలిటీ.
పువ్వాడ వంశీకృష్ణ,
రెవెన్యూ ఇన్‌స్పెక్టర్
మార్కాపురం మున్సిపాలిటీ.
పల్లం ప్రసాద్, రెవెన్యూ
గుమస్తా
మార్కాపురం మున్సిపాలిటీ.